


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :181 | శుక్రవారం అక్టోబర్ 23, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

### అంతర్జాతీయంగా నిలిచిన వెబ్‌సైట్లు..

## ఎందుకంటే..?



2లో▸

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు చెందిన వెబ్‌సైట్లు నిలిచిపోయాయి. కీలకమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ జారీ కావడంతో సైబర్ దాడుల నుంచి తమ వ్యవస్థలను రక్షించుకునేందుకు ఆయా దేశాలు తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే..?

### ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ..

## తొలి పోస్టు ఇదే


2లో▸

- ఇన్‌స్టాగ్రామ్‌లో తొలి పోస్టు చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు.
- తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఫస్ట్‌లుక్ షేర్.
- ప్రేమ, కర్తవ్యం, నష్టం వంటి ఉద్వేగాల సమాహారంగా పుస్తకం.

## విదేశాల్లో ఉన్నారుగా..

### నా మాటలు వినిపించవులే:

## రాహుల్‌పై అమిత్ షా సెటైర్

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ దిల్లీలో నిరసనలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. మరో 30 ఏళ్లపాటు ఆయన పార్టీ అధికారానికి దూరంగా ఉంటుందని జోస్యం చెప్పారు.


2లో▸

# పండుగ సాయన్న పోరాటం

# ఎందరికో ఆదర్శం

**పేదలకు భూములు పంచిన పండుగ సాయన్న పోరాటం చిరస్మరణీయం.**



- సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తాం.
- ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాల ఏర్పాటు.
- ముదిరాజ్‌లకు సంపూర్ణ న్యాయం చేస్తాం.. రాజకీయ అవకాశాలు కల్పిస్తాం.
- ఏడాదిలోనే కులగణన పూర్తి.. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యం.
- రాష్ట్రంలో 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ.

2లో▸

## చంద్రబాబు నివాసానికి పవన్.. తాజా పరిణామాలపై చర్చ


2లో▸

## ఫేక్ వాట్సప్ ఛానల్..

### వార్నింగ్ ఇచ్చిన పవన్ కార్యాలయం


2లో▸

### బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్


2లో▸

### మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత


2లో▸

### ప్రకృతితో మమేకం కాకపోతే..

## విపత్తులు తప్పవు



హైదరాబాద్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకృతితో మమేకమై జీవనం సాగించకపోతే.. విపత్తులు తప్పవని హితవు పలికారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృత్వంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా పలు పార్టీల నేతలు హాజరయ్యారు.

2లో▸

## నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత -- మంత్రి తుమ్మల


2

- రసాయన ఎరువులు, పురుగుమందులను శాస్త్రీయ పద్ధతుల్లోనే వినియోగించాలి
- వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలి
- సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించా
- పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్‌కు వినియోగించాలి.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కల్పించగలమని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోకుండా వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు సాధించడం సాధ్యం కాదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేల సారాన్ని పరిరక్షించడం, పంట భూములను సంరక్షించడం, ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

# సంపాదకీయం

## ఎల్‌నినోతోనైనా కళ్లు తెరుద్దాం!



ఈ ఏడాది దేశంలో ఖరీఫ్ వర్షపాతం 13శాతం తగ్గిందని అంచనా. తెలుగు రాష్ట్రాలు, ఇంకా కొన్ని చోట్ల ఇది 18–– నుంచి 25శాతం ఉండొచ్చు. ఉత్తర కర్ణాటక వంటి వర్షాభావ, మెట్టప్రాంతాలు ఇంకా ఇబ్బందుల్ని ఎదుర్కోవచ్చు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో వరి ఎండిపోయే అవకాశం ఉంది. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వల్ల 30 లక్షల టన్నులు తగ్గుతాయని అంటున్నారు. అంటే 1 శాతమే కాబట్టి ఆహారపరంగా భయపడనక్కర్లేదు.

మన దేశంలో సాగునీటి ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ వల్ల సుమారు 60 శాతం పంట భూములకు నికర నీటి వసతి అందుబాటులోకొచ్చింది. రెండు పంటలైతే 73 నుంచి 75 శాతం ఉన్నట్లు. కానీ నీరు అందుబాటు, ఎప్పుడో కరవు కాలంలో ప్రవేశపెట్టిన ఎంఎస్‌పీ పద్ధతిని ఇంకా కొనసాగించటం, ఉచిత విద్యుత్ వల్ల.. డిమాండ్ తగ్గుతున్న వరి పండించే ఆనవాయితీ నుంచి ఇంకా మనం బయటపడలేదు. తెలంగాణలో చిన్న నీటి, ఎత్తిపోతల పథకాల బదులు భారీ, అసంబద్ధ ప్రాజెక్టుల్ని కట్టటం తీవ్ర అభ్యంతరకరమైనా.. రుతుపవనాలపై ఆధారపడ్డ దేశంగా నీటి రిజర్వాయర్లు, బ్యారేజీలు అవసరం. ప్రస్తుతం తెలంగాణలో 62 శాతం నికర నీటి వసతి పొలాలకు ఉంది. కానీ ప్రజలు అన్నం తగ్గించి, గుడ్లు, మాంసం, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు వంటివి ఎక్కువ ఉపయోగిస్తున్నా.. నీటి వనరులున్నాయి గదా అని వరి ఎక్కువగా పండిస్తున్నాం. డిమాండ్ లేని వరి సాగు వద్దన్న వారిని తిట్టిపోస్తున్నాం. దీనివల్ల రాష్ట్రం ఏర్పడినప్పుడు 44 లక్షల టన్నులున్న వరి ఉత్పత్తి.. గత ఏడాది 1 కోటీ 75 లక్షలకి చేరింది. 400శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్ల క్రితం వరి దిగుబడి 72 లక్షల టన్నులుంటే, ఇప్పుడు 81 లక్షల టన్నులకి పెరిగింది. అంటే 10 శాతం దాకా. ఏపీలో నికర నీటి వసతి ఎక్కువనుకుంటాంగానీ.. రాజస్థాన్‌తో సమానంగా 52 శాతం మాత్రమే. అయితే డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటల దిగుబడి తెలంగాణలో తగ్గగా, ఏపీలో భారీగా పెరిగింది. ఏపీలో 1.4 కోట్ల టన్నుల నుంచి 2.8 కోట్ల టన్నులకు, యూపీలో గత పదేళ్లలో 3.3 కోట్ల టన్నుల నుంచి 5.3 కోట్ల టన్నులకు, మహారాష్ట్రలో 1.8 కోట్ల టన్నుల నుంచి 3.3 కోట్ల టన్నులకు ఉద్యాన దిగుబడి పెరిగింది. తెలంగాణలో 83 లక్షల టన్నుల నుంచి 30 లక్షలకు తగ్గింది.

వ్యవసాయంలోని మరో అంశం విద్యుత్తు. భూగర్భ జలాలు ఎండిపోవటం వల్ల తెలంగాణలోని 30 లక్షల బోర్లతో ఉచిత విద్యుత్ వినియోగం పెరగటం తప్ప నీరు రావటం లేదు. దీంతోపాటు, ఇళ్లలోనూ ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరగటంతో.. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గత సంవత్సరం అక్టోబర్‌లో 15,000 మెగావాట్లుండగా, ఈ ఏడాది 20,000 మెగావాట్లకి పెరిగింది. ఇందులో 25 నుంచి 27 శాతం రైతుల ఉచిత విద్యుత్ ఖాతాలోకి పోతోంది. మీటర్లు బిగించకపోవటం వల్ల రైతుల పేరుతో ఇతరులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. విద్యుత్‌కు యూనిట్ రూ.15 ఇస్తానన్నా మార్కెట్‌లో దొరకటం లేదని ముఖ్యమంత్రి వాపోతున్నారు. మనం కూడా పౌరులుగా ఇళ్లలో విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవటం వంటి మార్గాల్లో సహకరించాలి.

సూపర్ ఎల్‌నినో ప్రభావిత ఇంకో అంశం తాగునీరు. హైదరాబాద్‌నే తీసుకుందాం. లండన్, టోక్యో వంటి మహానగరాల కంటే ఎక్కువ నీటి సరఫరా జరుగుతోంది. హైదరాబాద్‌కి రోజుకి 260 కోట్ల లీటర్లు. అంటే, తలసరి 210 లీటర్లు. మన అవసరం 135 లీటర్లు. అయినా మంచినీటికి కటకట. లండన్‌లో 135 లీటర్లు, బెర్లిన్‌లో 110, టోక్యోలో 170, డాలస్‌లో 204 లీటర్లు మాత్రమే తలసరి సరఫరా చేస్తున్నారు. ఈ నగరాలన్నిటిలోనూ 24 గంటలూ తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్‌లో 210 లీటర్లు ఇస్తున్నా, రెండురోజులకోసారి కొద్ది గంటలు వస్తే అదృష్టమనుకునే ప్రాంతాలు చాలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతంలో కూడా మంచినీటికి కటకట. ఇందుకు కారణం, 'మనం మంచినీరు తెస్తున్నాం, పంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశాం. సంపన్నులకీ ఉచితంగా మంచినీరు ఇస్తున్నాం'. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉచితంగా తాగునీరు ఎవరిమ్మన్నారు? మన సొంత సొమ్మయితే అలా ఖర్చు చేస్తామా? ఇది కాక 50శాతం మూసీలో కలిసిపోతోంది. మంచినీరు, మురుగునీరు కలసి ప్రవహిస్తున్నాయి. హైదరాబాద్‌కి అదనంగా 50 మిలియన్ గ్యాలన్లు మంచినీరు తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ అంతకంటే ముఖ్యం తాగునీటి పంపిణీ వ్యవస్థను బాగుచేసి 24 గంటలూ మంచినీరు అందించటం. పైప్‌లలో తాగునీరు నిరంతరం ప్రవహిస్తుంటే, మురుగునీరు కలిసే అవకాశాలు తక్కువ.

పొరుగున ఉన్న చెన్నైకి హైదరాబాద్‌లా గోదావరి, కృష్ణా వంటి పెద్ద నదుల ద్వారా తాగునీటి అవకాశం లేదు. కొన్నేళ్ల క్రితం రైళ్లలో తాగునీరు తెప్పించుకున్నారు. కానీ నీటి నిల్వ, పంపిణీని సమర్థంగా బాగుచేసుకోవటంతో ఇప్పుడు మండు వేసవిలోనూ మంచినీటి కొరత లేదు. హైదరాబాద్ నగరం కోసం కృష్ణా, గోదావరి నదుల నుంచి రోజూ 260 కోట్ల లీటర్ల నీటిని తోడి తెస్తున్నాం. అయినా నీటి పంపిణీ లోపం వల్ల నీళ్ళ కొరత మనల్ని ఇబ్బంది పెడుతోంది. బెంగళూరు జనాభా హైదరాబాద్ కంటే ఎక్కువ. అయినా ఆ నగరంలో 160 కోట్ల లీటర్ల సరఫరాతో మన కంటే బాగా నీటిని పంపిణీ చేస్తున్నారు. రోజూ 120 కోట్ల లీటర్ల నీటిని చెన్నైలో సరఫరా చేస్తున్నారు. అయినా సంక్షోభం, కొరత లేకుండా నీటిని సరిగ్గా పంపిణీ చెయ్యగలుగుతున్నారు. హైదరాబాద్ నీటి సమస్య ప్రధానంగా పంపిణీ వ్యవస్థ శిథిలమైపోవటం వల్ల ఉత్పన్నమయింది.

ప్రస్తుత వర్షాభావం రీత్యా రైతులు ఆందోళన చెందకుండా రెండో పంటగా అపరాలు, నూనె గింజలకి లేదా క్రాప్ హాలిడేకి నచ్చచెప్పటం, లాభాలొచ్చేలా మార్కెటింగ్ వ్యవస్థలో తగిన ఏర్పాట్లు, భరోసానిచ్చే ప్రత్యామ్నాయాలు చూపుతూ వరి పంట సాగుని తగ్గించటం, ఉద్యానవన, తృణధాన్యాలు వంటి ప్రజారోగ్యానికి మేలుచేసే, డిమాండున్న పంటలకు ప్రోత్సాహకాలు, పెట్టుబడి వ్యయానికి తగిన రుణసదుపాయాలు, ఉచిత విద్యుత్‌కు మీటర్లు బిగించి బాధ్యత కోసం కొద్దిపాటి రుసుము వసూలు చేయటం వ్యవసాయంలో యుద్ధప్రాతిపదికన చేయాల్సిన పనులు. అధిక వర్షపాతాన్ని ఒడిసిపట్టేలా హేతుబద్ధ ప్రాజెక్టుల్ని పెంచాలి. చెరువులు, ఇతర సంప్రదాయ నీటి వసతుల్ని కాపాడుకోవాలి. పప్పు దినుసులు, పామాయిల్, ఇతర వంటనూనెలపై దిగుమతి సుంకం నిలకడగా కొనసాగించి, ఆ డబ్బు రైతులకే అందించి ఏపీ, తెలంగాణల్లో పెరుగుతున్న సాగును ఇంకా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా మలేసియా, ఇండోనేసియా నుంచి 20 నుంచి 30 బిలియన్ డాలర్లను ఖర్చుపెట్టి వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం.

తెలంగాణకు నీటి సరఫరా చేసే కృష్ణాలో ఈ సీజన్‌లో 72 శాతం లోటు, గోదావరిలో 42శాతం లోటు ఏర్పడింది. 460 టీఎంసీల అవసరం ఉండగా, కేవలం 209 టీఎంసీలు ఉన్నాయి. తాగునీరు తొలి ప్రాధాన్యం కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితుల్లో రైతులు కూడా సహకరించాలి. యూరియా బస్తా ఖరీదు రూ.4,600 అయినా రైతులకు ప్రభుత్వం కేవలం రూ.266కి ఇస్తోంది. కాబట్టి, ప్రతిదానికీ ప్రభుత్వాన్ని విమర్శించటం తగదు. హోర్ముజ్ జలసంధి మూతపడినా, ఎల్‌నినో వచ్చినా విద్యుత్, వంటగ్యాస్ వినియోగానికి భారీ ఆర్థికభారం పడకుండా 'పునరుత్పాదక సౌర ఇంధనం, రైతులకు ఆదాయాన్నిచ్చే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇంధన పంటల సాగు' వంటి మార్గాలకు వేగంగా మళ్లాలి. సూపర్ ఎల్‌నినోపై పార్టీలకతీతంగా స్పందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. ప్రభుత్వాలు, పార్టీలతోపాటు పౌర సమాజం కూడా ఇందుకు పూర్తిగా కలసిరావాలి. ఇప్పుడు సమస్యను పరిష్కరించుకోవటంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఇక ముందు సాగు, తాగు, విద్యుత్ రంగాలలో సమస్యలు లేకుండా, రైతులకు, వినియోగదారులకు, పెట్టుబడులకు, యువత ఉపాధికి దోహదం చేసేలా శాశ్వత, పర్యావరణహిత ఏర్పాట్లకి ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందాం.

ఎడిటర్ చైతన్య

## పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భూస్వాములు, జమిందార్లపై పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తన పోరాటం ద్వారా ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని చెప్పారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. దొరలు ఆక్రమించిన భూములను సాయన్న తన పోరాటంతో పేదలకు పంచిపెట్టారని కొనియాడారు. చరిత్ర పుటల్లో ఆయనకూ ఓ పేజీ ఉండాలన్నారు. ఆయన పోరాటాన్ని ఇప్పటికీ జానపదాలుగా పాడుకుంటారని సీఎం వివరించారు.

"ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలు నిర్మిస్తాం. సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకుంటున్నాం. అందెశ్రీ, గద్దర్‌కు అండగా నిలిచాం. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్‌లదే. గతంలో నాకు వారు చేసిన సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటా. వారికి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం వచ్చాక ముదిరాజ్ బిడ్డలకు అనేక అవకాశాలు కల్పించాం. నేను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మంత్రి వాకిటి శ్రీహరికి రాజకీయంగా అవకాశం కల్పించా. మిగతా ముదిరాజ్ నేతలకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి.

జనగణనలో కులగణన చేసి వందేళ్లలో ఎవరూ చేయని పనిని మా ప్రభుత్వం పూర్తిచేసింది. ఏడాదిలోనే కులగణన పూర్తిచేసి దేశానికే ఆదర్శంగా నిలిచాం. బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్‌లు కోరుతున్నారు. బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వం లక్ష్యం. ఎందరు ప్రధానులు మారినా ఎస్సీ కులాల వర్గీకరణ జరగలేదు. దాన్ని కూడా చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచాం. గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమ పథకాలను రెండింతలు పెంచి ఇస్తున్నాం. రాష్ట్రంలో 3.48కోట్ల మంది పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. ఎల్‌నినో కారణంగా ఇవాళ మార్కెట్‌లో సన్నబియ్యం రేట్లు పెరిగాయి. అనేక మంది పేదలు రేషన్ సన్నబియ్యం తింటున్నారు. ఎన్నికల్లో అండగా ఉండండి.. మీకు ఏం కావాలో నేను చూసుకుంటా" అని సీఎం రేవంత్ అన్నారు.

## చంద్రబాబు నివాసానికి పవన్.. తాజా పరిణామాలపై చర్చ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెళ్లారు. మున్సిపల్ ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాలు, తాజా పరిణామాలపై సీఎంతో పవన్ చర్చించారు. దీంతో పాటు స్థానిక ఎన్నికల్లో రెబల్స్ వ్యవహారంపైనా సమాలోచనలు జరిపినట్లు సమాచారం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా వీరిద్దరూ చర్చించినట్లు తెలిసింది. సీఎం నివాసానికి పవన్ ఎలాంటి సెక్యూరిటీ, కాన్వాయ్ లేకుండా ఒంటిరిగా వచ్చారు. కొద్దిసేపు చంద్రబాబుతో చర్చించిన అనంతరం ఆయన తిరిగి వెళ్లిపోయారు.

## బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె విజయలక్ష్మి దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఏటా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకొస్తున్నారు. సోదరభావం, సామాజిక సమైక్యతకు నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలుస్తోంది. దీనికి వివిధ పార్టీల నేతలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. వివిధ రంగాల్లోని ప్రతిభావంతులు, కళాకారులను బండారు దత్తాత్రేయ, విజయలక్ష్మి సన్మానించనున్నారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలతో ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వనున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంలోని ఆరిలోవ హెల్త్‌సిటీ బీఆర్‌టీఎస్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి.

అదే సమయంలో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తున్న మంత్రి అనిత రోడ్డు ప్రమాదాన్ని గమనించి అక్కడికి వెళ్లారు. తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థినులకు తక్షణ సాయం అందించి ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. గతంలోనూ పలు ప్రమాదాల సమయంలో బాధితులకు అనిత సాయమందించారు.

## ప్రకృతితో మమేకం కాకపోతే.. విపత్తులు తప్పవు: వెంకయ్య నాయుడు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు సహా పలువురు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఎం, సీపీఐ సహా పలు పార్టీల నేతలు సైతం తరలివచ్చారు. మనుషుల మధ్య ఐక్యతను పెంపొందించే కార్యక్రమమే అలయ్ బలయ్ అని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు చెప్పారు. సెక్యులర్ దేశంలో ఏ మతాన్నీ, ఏ పండగనూ తక్కువ చేసి చూడొద్దని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వికసిత్ భారత్ మనందరి లక్ష్యం కావాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అలయ్ బలయ్ అనేది కులమతాలు, రాజకీయాలు, ప్రాంతాలకు అతీతమైన వేదికని దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి పేర్కొన్నారు.

## ఫేక్ వాట్సప్ ఛానల్.. వార్నింగ్ ఇచ్చిన పవన్ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ వాట్సప్ ఛానల్ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎంవో కార్యాలయం వెల్లడించింది. 'డిప్యూటీ సీఎంవో, ఆంధ్రప్రదేశ్' పేరుతో కొనసాగుతున్న ఆ ఛానల్‌కు తమ కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది.

వాట్సప్ హ్యాక్ చేస్తున్నారు.. దోచేస్తున్నారు!

కార్యాలయం గుర్తింపును దుర్వినియోగం చేస్తూ ఈ నకిలీ ఛానల్ ద్వారా తప్పుడు సమాచారాన్ని, సంబంధం లేని కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేసింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నకిలీ వాట్సప్ ఛానల్‌ను నమ్మొద్దని, అందులోని సమాచారాన్ని అనుసరించవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు సూచించింది. ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

## విదేశాల్లో ఉన్నారుగా.. నా మాటలు వినిపించవులే: రాహుల్‌పై అమిత్ షా సెటైర్

మొదటిపేజీ తరువాయి

"మీరు విదేశాల్లో ఉండటంతో నా మాటలు వినలేరని నాకు తెలుసు. మీరు ఎందుకు విదేశాలకు వెళ్తారో చెప్పరు. సరేలే.. అది మీ వ్యక్తిగతం. కానీ ఒకసారి దిల్లీకి తిరిగివచ్చిన తర్వాత నా మాటలు వినండి. మరో 30 ఏళ్ల వరకు మీరు అధికారంలోకి రారు" అని అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ.. తొలి పోస్టు ఇదే

అలాగే, దేశ రాజధానిలో నిరసనల గురించి అమిత్ షా స్పందించారు. నిరసనలు, ప్రదర్శనల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమంపై దృష్టిపెట్టాలని సూచించారు. " గుంపులుగా రావడం, రాజకీయ గారడీ వల్ల ప్రజాతీర్పును ధిక్కరించడం సాధ్యం కాదు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలి. మీరు ఎన్నికైన చోటల్లా సంక్షేమ పథకాలు అమలు చేయండి. లేదంటే మిగిలిన ప్రాంతాల్లో ఆనవాళ్లు లేకుండా తుడిచిపెట్టుకుపోతారు" అని విపక్ష పార్టీలకు సూచించారు.

"రాహుల్‌జీ.. మీరు చొరబాటుదార్ల ఓట్లను కాపాడాలని అనుకుంటున్నారు కాబట్టే ప్రతిసారి 'ఓటు చోరీ' గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు భాజపాపై ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్నాయి. కానీ, ఆ పార్టీలు మాత్రం పలు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉన్నాయి. భాజపా 30 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని నేను చెప్పగానే.. వెంటనే ఓటు చోరీ అంటూ ఆరోపిస్తారు. అమిత్‌షాకు ఎన్నికల ఫలితాలు ముందుగానే ఎలా తెలుస్తాయని అడుగుతుంటారు. అమిత్ షా ఇక్కడే పుట్టారు. ఈ దేశంలోనే నివసిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. నేను ఈ ప్రజల మధ్యే నివసిస్తున్నాను" అంటూ విపక్షాల నిరసనలకు అమిత్ షా కౌంటర్ ఇచ్చారు.

## ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ.. తొలి పోస్టు ఇదే

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగుపెట్టారు. గురువారం ఈ సోషల్‌మీడియా వేదికపైకి వచ్చిన ఆమె.. తొలి పోస్టు పెట్టారు. ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో దానికి సంబంధించిన కొన్ని దృశ్యాలను షేర్ చేశారు .

"అందరికీ నమస్కారం. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఫస్ట్‌లుక్‌ను మీతో షేర్ చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. ఈ కథ ప్రేమ, కర్తవ్యం, నష్టం వంటి ఎన్నో ఉద్వేగాలను తెలియజేస్తోంది" అంటూ తన కుమార్తె ప్రియాంకాగాంధీ, పబ్లిషర్లతో ఉన్న వీడియోను పంచుకున్నారు. నవంబర్ 10న ఈ పుస్తకం ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.

## అంతర్జాతీయంగా నిలిచిన వెబ్‌సైట్లు.. ఎందుకంటే..?

మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు చెందిన వెబ్‌సైట్లు నిలిచిపోయాయి. కీలకమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ జారీ కావడంతో సైబర్ దాడుల నుంచి తమ వ్యవస్థలను రక్షించుకునేందుకు ఆయా దేశాలు తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే..?

ప్రపంచవ్యాప్తంగా వెబ్‌సైట్లు, వెబ్ అప్లికేషన్లను తయారుచేయడానికి ఉపయోగించే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ పీహెచ్‌పీ కి సంబంధించి ఆగస్టులో అత్యంత తీవ్రమైన భద్రతా లోపాలు బయటపడ్డాయి. అంతర్జాతీయంగా 70 శాతానికిపైగా వెబ్‌సైట్లు పీహెచ్‌పీని వాడుతుంటాయి. కృత్రిమమేధ మోడళ్ల సహాయంతో సైబర్ సెక్యూరిటీ నిపుణులు వాటిని గుర్తించారు. వాటిని పీహెచ్‌పీ2షెల్ అని పిలుస్తున్నారు. కాలం చెల్లిన పీహెచ్‌పీ వెర్షన్లను రన్ చేస్తున్న సర్వర్లపై హ్యాకర్లు దాడి చేసే ప్రమాదం ఉంది. ఎలాంటి పాస్‌వర్డ్లు లేకుండా నేరుగా సర్వర్‌లోకి ప్రవేశించి.. తమకు నచ్చిన కోడ్‌ను రన్ చేసి, నియంత్రిస్తారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ వ్యవహారంపై పీహెచ్‌పీ ఫౌండేషన్ సంస్థ స్పందించింది. ఈ లోపాలు సాఫ్ట్‌వేర్ చరిత్రలోనే అత్యంత తీవ్రమైనవిగా పేర్కొంది. వెంటనే ఆయా వెబ్‌సైట్‌లను అప్‌డేట్ చేసుకోవాలని బుధవారం హెచ్చరించింది. మున్ముందు ఏఐ వల్ల ఇలాంటి లోపాలు బయటపడే అవకాశాలు ఎక్కువ అని.. ఈ అంశంపై టెక్ కంపెనీలన్నీ కలిసి పనిచేయాలని సూచించింది.

పీహెచ్‌పీ జారీ చేసిన హెచ్చరికలతో అమెరికా, జపాన్‌తో పాటు ఐరోపా, ఆసియాకు చెందిన పలు దేశాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే వెబ్‌సైట్లను అప్‌డేట్ చేయాలని, లేదంటే తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికాకు చెందిన ఎన్ఎస్ఏ (నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ) హెచ్చరించింది. జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, జపాన్ సహా పలు దేశాల నాయకుల నుంచి ఇలాంటి హెచ్చరికలు జారీ అయ్యాయి.

## నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు

### ఆహార భద్రత -- మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

రైతుల సంక్షేమంతో పాటు భవిష్యత్ వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకొని భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల పరిరక్షణ, భూసార పరీక్షలు, నీటి పొదుపు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పంట వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై రైతులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే వ్యవసాయ పద్ధతుల్లో శాస్త్రీయ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, ఋతుపవనాల తగ్గుదల, భూతాపం పెరుగుదల, వర్షపాతం అసమానతలు, వర్షాలు సకాలంలో కురవకపోవడం వంటి పరిస్థితులు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల్లోనే ఉపయోగించాలని మంత్రి స్పష్టం చేశారు. అధిక మోతాదుల్లో రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని తెలిపారు. పంటల్లో రసాయనాల అవశేషాలు పెరిగితే ఆహార నాణ్యత, భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానాలను అనుసరించాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా తన వ్యవసాయ భూమికి భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. నేలలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకొని, ఏ పంటకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో అవసరమో నిర్ధారించుకున్న తర్వాతే వాటిని వినియోగించాలని సూచించారు. దీనివల్ల అనవసరమైన ఎరువుల ఖర్చును తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామం, ప్రతి రైతు భూమికి సంబంధించిన భూసార పరీక్షల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేసి, రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు.

RNI NO. TELTEL/2014/61071
# జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

## కాళేశ్వరం ప్రాజెక్టు లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ లక్ష్మీ బ్యారేజ్ మేడిగడ్డ ను కూల్చారు

**బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్ అక్టోబర్ 22 జన తెలంగాణ**

తెలంగాణ ప్రజలకు,తెలంగాణ రైతాంగం కు దసరా పండుగ శుభాకాంక్షలు

కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మేము మాట్లాడుతున్నాం. అని కాళేశ్వరం ప్రాజెక్టు లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ లక్ష్మీ బ్యారేజ్ మేడిగడ్డ ను కూల్చారు అని రవికాంత్ అనే ఒక్క ఇంజనీర్ కూలిపోయింది అని పిర్యాదు చేసి మూడు యేండ్లు అవుతుందన్నారు

3ఏండ్లు అవుతున్న ఆ కేసులో పురోగతి లేదు..మొద్దు నిద్రలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను మేల్కొలుపు చేయాలని మీడియా సమావేశం పెడుతున్నాం అని

ఇవాళ రాష్ట్రంలో పత్తి రైతులు తల్లడిల్లి పోతున్నారు , వరి రైతులకు కూడా చాలా చోట్ల నీళ్లు అందలేదు.

పంట చివరి దశలో ఉన్నందున నీళ్లు ఇవ్వాలని ప్రజలు, రైతాంగం తల్లడిల్లుతున్నారన్నారు

ఎల్ నినో అని తప్పించుకునే పనిలో ఉన్నారు ఈ ప్రభుత్వం పెద్దలు.

కేసీఆర్ ఉంటే ఇవాళ ఎల్ నినో విషయంలో ఎలా చేసేవారు

మేడిగడ్డ బ్యారేజ్ ను కొంత మంది దుండగులు డిటోనేటర్లు పెట్టీ పేల్చి ఉంటారని గతంలో మేము కూడా అన్నం. అని

85 పియర్స్ ఉంటాయి,దాదాపు 16 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది.

పియర్ నెంబర్ 20వద్ద పెద్ద ఎత్తున శబ్దం వచ్చింది అని మూడు ఏండ్ల కింద రవికాంత్ అనే అసిస్టెంట్ ఇంజనీర్ మహదేవ్ పూర్ పీఎస్ లో పిర్యాదు చేస్తాడు

పీడీపీపి యాక్ట్ కింద కేసు బుక్ చేశారు.పెద్ద ఎత్తున్న శబ్దం వచ్చింది....ఎవరో బాంబులు పెట్టే ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తు పిర్యాదు చేశారు.

ఇంత అనుమానం వ్యక్తం చేసినప్పుడు భూపాలపల్లి జిల్లా ఎస్పీ, డిజిపి వెంటనే అక్కడి వెళ్లి బాంబు స్క్వాడ్ తో పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానం తో దానిపై విచారణ చేయాల్సి ఉండేదనీ పేర్కొన్నారు

భూకంపం వస్తే ఎంత వచ్చింది అనే కోణంలో సర్వే ఆఫ్ ఇండియా,జియోలాజికల్ వాళ్లతో విచారణ చేయాల్సి ఉండే. అని

2025సంవత్సరంలో ఈ కేసును క్లోజ్ చేశారు.ఈ కేసు క్లోజ్



చేస్తూ అన్ డిటెక్ట్ అంటూ క్లోజ్ చేశారు.

మేడిగడ్డ పై అప్పటికే విషం చిమ్ముతున్న బండి సంజయ్,కిషన్ రెడ్డి ల కాల్ డేటా తీశారా. రన్నర్

మాకు ఆధారాలు రావడం లేదని ఈ కేసును క్లోజ్ చేశారు

అంటే హోమ్ మంత్రి రేవంత్ రెడ్డి ఆయన దగ్గర హోమ్ శాఖ పెట్టుకొని విచారణ చేయాల్సి ఉండేది కానీ ఆయనే ఈ కేసును క్లోజ్ చేశారు.

ఈ కేసు క్లోజ్ చేయాల్సిన కేసు కాదు....అత్యంత కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం తో కేసు విచారణ చేయాల్సిన కేసు.

జెనివా ఒప్పందాల ప్రకారం ఇది అత్యంత ప్రాధాన్యత ఉన్న కేసు అని

దీనిపై సిట్ వేయాల్సిన కేసు....దీనిపై మేము త్వరలోనే డీజీపీ కి లేఖ రాయబోతున్నాం. అని తెలిపారు

2025 లో హుజూరాబాద్ నియోజకవర్గంలో తనుగుల లో చెక్ డ్యామ్ ను దుండగులు పేల్చారు ఆ కేసును క్లోజ్ చేశారు.

కాంగ్రెస్ నాయకులు ఇసుక మాఫియా కోసమే ఇదంతా చేశారని అనేక సందర్భాల్లో నిరూపితం అయ్యింది.

కేసీఆర్ ప్రభుత్వం మీద బురద జల్లేందుకు ఇదంతా చేశారని అనుమానం. అని

కిషన్ రెడ్డి ఎందుకు దేశంలో జరిగిన అనేక డ్యామ్ ప్రమాదాలకు స్పందించని కిషన్ రెడ్డి కేవలం మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో మాత్రం జాతీయ విపత్తు అని లేఖ రాశారు.

కిషన్ రెడ్డి ఫోన్ పై కూడా విచారణ జరపాలి,బండి సంజయ్ పై కూడా విచారణ జరపాలి

వారికి సంబంధించిన పోల్ వ్యూహ కర్తలపై పై విచారణ జరపాల డిమాండ్ చేశారు

ఇవాళ మేడిగడ్డ వద్ద నీటి ఎత్తిపోయాక పోవడంతో ఏపీకి నీళ్లు పోతున్నాయి.

అవన్నీ కన్నెపల్లి పంపు హౌస్ వద్ద మోటర్లు ఆన్ చేయచ్చు కదా. అని

బిఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తే పంపు లు ఆన్ చేశారు మళ్ళీ వాటిని తిరిగి ఇప్పుడు ఆఫ్ చేశారనీ

40కోట్లతో కఫర్ డ్యామ్ కడితే నీళ్ళు లిఫ్ట్ చేయవచ్చు.

ఎల్ నినో ప్రభావం తో,ఈ ప్రభుత్వం కు చేయకపోవడంతో 20వేల కోట్ల పంట నష్టం జరుగుతుంది అని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిపోర్ట్ ఇచ్చింది.

కరువు ఉన్నప్పుడు వాడుకోవడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు కేసీఆర్.

కరువు ను ఎదుర్కునే సత్తా ఉన్న ప్రభుత్వం చేయడం లేదనీ మండిపడ్డారు

కఫర్ డ్యామ్ కడితే ఏపీ నీళ్ళు పోవు కనుక కఫర్ డ్యామ్ కట్టడం రేవంత్ రెడ్డి కి ఇష్టం లేదు.

ఆంధ్రా అధికారిని తెచ్చి ఇక్కడ సలహాదారు గా పెట్టారు.

రోజుకు ఒక్క టీఎంసీ నీళ్ళు అయిన లిఫ్ట్ చేయవచ్చు చేయదు..ఎందుకంటే ఏపీకి నీళ్లు పోవాలనీ

ప్రభుత్వం దగ్గర 25లక్షలు లేవా....

ఉన్నాయి కానీ ఖర్చు చేయదు. ఫోర్ బ్రదర్ కోసం ఫోర్త్ సిటీ పెట్టాడు అక్కడ రియల్ ఎస్టేట్ పెంచాలనీ

జూపల్లి కృష్ణారావు బాత్రూమ్ కోసం కోటి రూపాయలు ఖర్చు చేశారనీ ఆరోపించారు

మంత్రి హాజరుద్దీన్ బాత్రూం కోసం కోటి రూపాయలు ఖర్చు చేశారు.

ఎంసీఆర్ హెచ్ఆర్డి లో బోధి పెవిలియన్ కు 200కోట్లు ఖర్చు చేశాడు రేవంత్ రెడ్డి

ఫుట్ బాల్ స్టేడియం కట్టారు ఆయన కోసం. అని

ఎల్ నినో ప్రభావం ఉందని ఎప్పటినుండో శాస్త్రవేత్తలు హై హెచ్చరించారు మరి ఎందుకు వీటన్నింటిపై ఖర్చు చేశారు.

అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఉన్నారు గతంలో కూడా విల్లే పని చేశారు కానీ వాళ్లను బెదిరించి వాళ్లను జైలు లో పెట్టారు

5గురు ఇంజనీర్ల తో కమిటి వేశారు దామరచర్ల థర్మల్ పవర్ ప్లాంట్ లో వాళ్ళు ఏం చేస్తారు. పోతున్నారు వస్తున్నారనీ

ఎన్ని కేసులు పెట్టిన తెలంగాణ రైతాంగం కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు

ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు మెడే రాజీవ్ సాగర్ ,బాక్రి ,గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

## తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్

**రైతులతో మమేకమవుతూ.. విద్యుత్ సేవలపై అవగాహన కల్పిస్తూ ప్రజా బాట కార్యక్రమాలు**

**హైదరాబాద్, అక్టోబర్ 22, జన తెలంగాణ**

రబీ సీజన్‌లో పంటల ఎంపికపై రైతులకు అవగాహన -- ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి

తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ం+్రూణజూ) పరిధిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించేందుకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 'ప్రజా బాట', 'బస్తీ బాట' కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ సీఎండీ శ్రీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు అధికారులు, ఇంజినీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలతో, రైతులతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.

రైతులతో ముఖాముఖి.. వ్యవసాయ విద్యుత్‌పై అవగాహన

వ్యవసాయ వినియోగదారులకు అందుతున్న విద్యుత్ సరఫరా పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలు, అవసరాలను గుర్తించేందుకు ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, చింతల్‌ఘాట్, వెంకటాపూర్, గోపన్‌పల్లి, ఇంద్రకరణ్, జిన్నారం, ఇమామ్‌నగర్, కొల్కూర్, అనంతారం తదితర గ్రామాల్లో అధికారులు రైతులతో సమావేశమయ్యారు.

ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాలపై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. పగటిపూట విద్యుత్ సరఫరా అందుతున్న తీరుపై రైతులతో చర్చించి, వ్యవసాయ మోటార్లు, విద్యుత్ వినియోగం, సరఫరా సంబంధిత సమస్యలను అధికారులు తెలుసుకున్నారు.

రానున్న రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో



వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరి సాగుపై నిర్ణయం తీసుకునే ముందు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని వివరించారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా, మోటార్ల లోడ్లు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును కూడా అధికారులు పరిశీలించారు. మెదక్, నర్సాపూర్ ప్రాంతాల్లో టంగ్ టెస్టర్ల సహాయంతో వ్యవసాయ కనెక్షన్ల లోడ్లను తనిఖీ చేశారు. కోహీర్, జిన్నారం, సదాశివపేట, దేవరకద్ర, తిమ్మాజిపేట, సంగారెడ్డి పరిధిలోని పలు గ్రామాల్లో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.

ప్రజా బాట.. విద్యుత్ వ్యవస్థ నిర్వహణకు ప్రాధాన్యం

హైదరాబాద్ నగరంతో పాటు వివిధ పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమాల్లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, దెబ్బతిన్న కేబుళ్ల మార్పిడి, ఎల్‌టీ లైన్లకు స్పేసర్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల శుభ్రత వంటి పనులు చేపట్టారు.

సిద్దిపేట టౌన్-2 సెక్షన్ పరిధిలోని మొయిన్పురా ప్రాంతంలో 100 కేవీఏ సామర్థ్యం కలిగిన రెండు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిర్వహణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల శుభ్రత, దెబ్బతిన్న ఎల్‌టీ కేబుల్ మార్పిడి, ఏబీ స్విచ్‌లలో దెబ్బతిన్న మూవింగ్ కాంటాక్టుల మార్పిడి, విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు నిర్వహించారు.

విద్యానగర్, శివపురి కాలనీ, బడాబజార్, గణేశ్ నగర్, జనకి ఎన్‌క్లేవ్, రాయల్ కాలనీ, బార్కత్‌పురా, నల్లగండ్ల, నారపల్లి, పోచారం తదితర ప్రాంతాల్లోనూ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, విద్యుత్ లైన్ల మరమ్మతులు, స్థానిక సమస్యల గుర్తింపు వంటి కార్యక్రమాలు చేపట్టారు.

బస్తీ బాట.. ప్రజల వద్దకే విద్యుత్ సేవలు

హైదరాబాద్‌లోని చుడీబజార్, లాల్‌బజార్, బంజారానగర్ తదితర ప్రాంతాల్లో బస్తీ బాట కార్యక్రమాలు నిర్వహించి స్థానిక ప్రజల విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులు తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, సురక్షిత విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కొన్ని ప్రాంతాల్లో దసరా శుభాకాంక్షల కార్డులను గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో పాటు ప్రజలతో అధికారులు మమేకమయ్యారు. బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలోని ఎస్‌కే నగర్ సెక్షన్‌లో సిబ్బంది విద్యుత్ భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

**ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం**

ప్రజా బాట, బస్తీ బాట కార్యక్రమాల ద్వారా విద్యుత్ సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకోవడం, అవసరమైన నిర్వహణ పనులను చేపట్టడం, వ్యవసాయ వినియోగదారులకు అవగాహన కల్పించడం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ం+్రూణజూ కృషి చేస్తోంది.

## కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను పరిశీలించిన జలమండలి ఎండీ

**శుద్ధి చేసిన నీటి నాణ్యత పరీక్షలు, ఫలితాలపై సమీక్ష**

**పీసీబీ, జలమండలి సమన్వయంతో నీటి నాణ్యత పరీక్షల నిర్వహణ**

**పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రధాన కార్యాలయానికి అనుసంధానించాలి**

**ట్యాంకర్లలో నీటి పరిమాణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు**

**అదనపు నీరు వృథా కాకుండా తిరిగి మళ్లించే వ్యవస్థ ఏర్పాటు చేయాలి**

**నీటి నాణ్యత, సరఫరా పరిమాణంపై నిరంతర పర్యవేక్షణ: జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి**

**హైదరాబాద్ అక్టోబర్ 22 జన తెలంగాణ**

నగరంలో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు శుద్ధి చేసిన నీటిని తాగునీరు యేతర అవసరాలకు వినియోగించేలా జలమండలి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కోకాపేటలోని గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్‌లోని నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను పరిశీలించిన ఎండీ.. పరీక్షల నిర్వహణ, వివిధ నాణ్యతా ప్రమాణాలు, ఫలితాల నమోదు ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), జలమండలి సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత ప్రమాణాల ప్రకారం క్రమం తప్పకుండా నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.



పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు వాటిని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచి నేరుగా పర్యవేక్షించేలా అనుసంధానించాలని సూచించారు. ఇందుకోసం జలమండలి ఐటీ విభాగంతో సమన్వయం చేసుకుని అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులు పారదర్శకంగా, ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

అలాగే ట్యాంకర్లలో నింపే నీటి పరిమాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వివిధ సామర్థ్యాల ట్యాంకర్లకు అనుగుణంగా వేర్వేరు ఫిల్లింగ్ పరిమితులను నిర్దేశించి, ప్రతి ట్యాంకర్‌లో నింపిన నీటి పరిమాణంతో పాటు ఫిల్లింగ్ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

ట్యాంకర్లలో నిర్ణీత పరిమాణానికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, అదనంగా వచ్చే నీరు వృథా కాకుండా తిరిగి సంబంధిత చెరువులోకి మళ్లించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన సాంకేతిక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

శుద్ధి చేసిన నీటిని భవన నిర్మాణ రంగం, పారిశ్రామిక అవసరాలకు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, ఉద్యానవనాల నిర్వహణ తదితర తాగునీరు అవసరం లేని పనులకు వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీపీ సీజీఎం పద్మజ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజుల ఐక్యతతోనే రాజకీయ సాధికారత సాధ్యం

**బలహీన వర్గాల ఐక్యతను దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



**హైదరాబాద్, అక్టోబర్ 22:జన తెలంగాణ**

ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగినప్పుడే రాజకీయంగా సాధికారత సాధ్యమవుతుందని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బలహీన వర్గాల ఐక్యతను దెబ్బతీసే విభజన రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పండుగ సాయన్న 174వ జయంతి ఉత్సవాల్లో గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాధాన్యత కల్పిస్తున్నారని మంత్రి తెలిపారు. భవిష్యత్తులోనూ ముదిరాజ్ సమాజానికి మరిన్ని కీలక పదవులు, అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.చెన్నూరు నియోజకవర్గంలో ముదిరాజ్ సోదరుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 16 వార్డులకు గాను ముగ్గురు ముదిరాజ్ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నామని చెప్పారు. చిరకాలంగా కోరుతున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేశామని, పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. మరో రెండు, మూడు నెలల్లో భవన నిర్మాణం పూర్తవుతుందని, ప్రారంభోత్సవానికి ముదిరాజ్ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆహ్వానించారు.ముదిరాజ్ సమాజానికి జన బలం ఉందని, దానిని ఐక్యతతో రాజకీయ బలంగా మలచుకోవాలని మంత్రి సూచించారు. బలహీన వర్గాల్లో చీలికలు సృష్టించి, వారిని వేర్వేరు వర్గాలుగా విడదీసి బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తుంటాయని అన్నారు. ఇలాంటి కుట్రపూరిత విభజన రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ముదిరాజ్ సమాజమంతా ఐక్యంగా ఒకే లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే హక్కులను సాధించుకోవడంతో పాటు ప్రజాస్వామ్యంలో తగిన గౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం పొందగలుగుతారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

## విప్లవ వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన హెచ్‌ఎండీఏ

**హైదరాబాద్: అక్టోబర్ 22 జన తెలంగాణ**

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) ఆధ్వర్యంలో విప్లవ వీరుడు,జూవదివంగత శ్రీ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్), కార్యదర్శి (ఎఫ్‌ఏసీ) శ్రీ శ్రీవత్స కోట, ఐఏఎస్, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి శ్రీ పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల కోసం పోరాడిన విప్లవ వీరుడిగా ఆయన చేసిన సేవలను, పోరాటాలను, ఆయన ఆశయాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఆయన జీవితం, ధైర్యసాహసాలు, ప్రజాసేవను గౌరవిస్తూ, ప్రజల పక్షాన నిలిచి పేదల పాలిట ఆపద్బాంధవుడిగా పేరుపొందిన తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్‌కు ఘన నివాళులర్పించారు.

## నీటి సంరక్షణే లక్ష్యంగా హిమజల్ మూడు నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

**ఆధునిక నీటి శుద్ధి సాంకేతికతలతో ముందడుగు వేసిన డా. ఆనంద్ కుమార్ జైన్**

**హైదరాబాద్:లిఅక్టోబర్ 22 జన తెలంగాణ**



పెరుగుతున్న నీటి అవసరాలు, భూగర్భ జలాల వినియోగం, కఠిన జలాల సమస్యలు, నీటి శుద్ధి ప్రక్రియల్లో నీటి వృథాను తగ్గించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, డివ్యాంక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లిహిమజల్ వాటర్ సొల్యూషన్స్‌లి మూడు నూతన ఉత్పత్తులను ఆవిష్కరించింది. సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ లిడా. ఆనంద్ కుమార్ జైన్, "వాటర్ డాక్టర్"లి ఈ ఉత్పత్తులను పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటిని శుద్ధి చేయడం మాత్రమే కాకుండా, దాని వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ ఖర్చులను తగ్గించడం, నీటి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

హిమజల్ డెల్టా -- ద్వంద్వ నీటి పునరుద్ధరణ క్షార జల శుద్ధి యంత్రం:లి సాధారణ రివర్స్ ఆస్మోసిస్ శుద్ధి యంత్రాల్లో వెలువడే వ్యర్థ జలాల పరిమాణాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ ఉత్పత్తిని అభివృద్ధి చేశారు. ఇందులో ఎస్‌ఆర్‌డబ్ల్యూఆర్ (స్మార్ట్ రిజెక్ట్ వాటర్ రికవరీ) సాంకేతికతను ఉపయోగించారు. అనుకూలమైన నీటి నాణ్యత, నిర్వహణ పరిస్థితుల్లో 60 శాతం వరకు నీటి పునరుద్ధరణ సాధించేలా ఈ వ్యవస్థను రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది.

హిమజల్ స్కేల్‌అవుట్ -- జల స్థితి నియంత్రణ పరిష్కారం:లి కఠిన జలాల కారణంగా పైపులు, గీజర్లు, ఇతర పరికరాల్లో ఖనిజ పొరలు పేరుకుపోవడం సాధారణ సమస్య. సంప్రదాయ ఉప్పు ఆధారిత పునరుత్పత్తి ప్రక్రియ అవసరం లేకుండా, ఈ సమస్యలను నిర్వహించేందుకు హిమజల్ స్కేల్‌అవుట్‌ను రూపొందించారు. దీనివల్ల ఆ ప్రక్రియకు అవసరమయ్యే ఉప్పు వినియోగం, సంబంధిత నిర్వహణ అవసరాలను తగ్గించవచ్చని సంస్థ తెలిపింది. దీని పనితీరు నీటి నాణ్యత, వినియోగ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

హిమజల్ స్మార్ట్ సాఫ్టెనర్ -- ఆధునిక జల మృదీకరణ వ్యవస్థ:లి నీటి మృదీకరణ యంత్రాల నిర్వహణను సులభతరం చేయడానికి ఈ ఉత్పత్తిని పరిచయం చేశారు. నమూనాను బట్టి, వ్యవస్థ పనితీరు పర్యవేక్షణ, పునరుత్పత్తి సమయాల నిర్వహణ, ఉప్పు నిల్వలు తగ్గినప్పుడు హెచ్చరికలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని సంస్థ వెల్లడించింది.

డా. ఆనంద్ కుమార్ జైన్ మాట్లాడుతూ, "ప్రతి ప్రాంతంలో నీటి నాణ్యత భిన్నంగా ఉంటుంది. అందువల్ల నీటిని పరీక్షించడం, వినియోగదారుల అవసరాలకు తగిన సాంకేతికతను ఎంచుకోవడం, సరైన నిర్వహణ చేపట్టడం ఎంతో ముఖ్యం. వినియోగదారులకు ఆచరణాత్మక నీటి పరిష్కారాలను అందించడం, నీటి వృథాను తగ్గించే సాంకేతికతలను అభివృద్ధి చేయడం మా లక్ష్యం" అని తెలిపారు.

"అన్ని నీటి సమస్యలకు ఒకే చోట సమగ్ర పరిష్కారం"లిలి అనే నినాదంతో హిమజల్ గృహాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు క్షార జల శుద్ధి యంత్రాలు, జల స్థితి నియంత్రణ పరికరాలు, నీటి మృదీకరణ వ్యవస్థలు, ఇతర నీటి శుద్ధి పరిష్కారాలను అందిస్తోంది. నీటి సంరక్షణ, ఆధునిక సాంకేతికత, సమర్థవంతమైన నీటి నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వడమే తమ సంస్థ లక్ష్యమని డా. ఆనంద్ కుమార్ జైన్ వెల్లడించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

# ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 4 మెడికల్ ఆఫీసర్, 1 ఫార్మసిస్ట్, 1 సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1 యోగ ప్రొఫెషనల్, 3 మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, ఫార్మసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా-డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలని, సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సైకిల్ / మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో, ఇతర అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అర్హత పరీక్షలో మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, మెరిట్ లిస్ట్ https://www.mancherial.telangana.gov.in వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 28వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

# యువతను రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయడం సరికాదు

**• మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ హితువు**




సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ధర్మసాగర్ పల్లె గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు మహిషాసురుని రూపంలో ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రి వర్యుల ఫోటోలు పెట్టి దహనం చేసి, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన యువకులను ప్రోత్సహించే విధంగా మాట్లాడిన సతీష్ కుమార్ వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఈ మేరకు ఆయన కార్యకర్తలతో కలిసి ఈ విధంగా డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్, సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి,మంద ధర్మయ్య, దొమ్మాట జగన్ రెడ్డి తదితరులతో కలసి కలిసి మాట్లాడుతూ, ఇక్కడ జరిగిన వాస్తవాలను తెలుసుకోకుండా సతీష్ కుమార్ మాట్లాడటం ఇటురంగా ఉందన్నారు. సంఘటనలో ప్రమేయం ఉన్నవారి పై మాత్రమే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి ఎవ్వరో నియోజకవర్గ ప్రజలు మొన్నటి శాసనసభ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకులు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. తమ పార్టీలో కూడా యూత్ కాంగ్రెస్, ఎస్ యు ఐ విభాగం ఉందని, రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించే స్వభావం తమకు లేదని అన్నారు . హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూసి తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సతీష్ బాబు గతంలో పెంచే పెల్లి గ్రామంలో ఇద్దరి పై అక్రమ కేసులు బనాయించి రాక్షస ఆనందం పొద్దున సంఘటనలు వారు గుర్తు చేశారు.మీరు మా నాయకుని గురించి మాట్లాడటం మీ అవివేకం.ఇక్కడ జరిగిన వాస్తవాలు తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడిన వాక్యాలను రేపటిలోగా వెనక్కు తీసుకొని యువతకు క్షమాపణ లు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్,వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు చింతకింది శంకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివారెడ్డి, ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షుడు సనత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేందర్, గుండారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు జప రాజిరెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మంద వంశీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్
ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతి సందర్భం గా అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. శెట్టి సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతినీ అధికారికంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా జీవనమే జీవితంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరుపేద వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు, మహిళల ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు చేసిన ధైర్య శీలి,బహుజన బిడ్డ అని కీర్తించారు.ప్రజల గుండెల్లో తెలంగాణ రాబిన్ హుడ్ గా నిలిచిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ నిలిచిపోయారన్నారు.గత ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి,వర్ధంతినీ అధికారికంగా నిర్వహించకపోవడమే కాకుండా వారి జీవిత చరిత్రను వక్రీకరించారన్నారు.బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన మహనీయులను ఈ ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి ఆశయాలకు అనుగుణంగానే పని చేస్తుందని అనడానికి ఈ మహనీయుని జయంతిని అధికారికంగా నిరహించడం ద్వారా మనం తెలుసుకోవచ్చు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతినీ మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు గాను ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ముదిరాజ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరి రానున్న రోజుల్లో కూడా మా కాంగ్రెస్ పార్టీని బలపరచి ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లు,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ యు ఐనాయకులు మరియు ముదిరాజ్ సభ్యులు,నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న,



**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**



పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి కృషి చేశారని, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ గణపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిశీలన, రీ-సర్వే ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పనుల పురోగతిపై సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.హాజీపూర్ మండల పరిధిలోని వేంపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని గుడిపేట గ్రామ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన వ్యవసాయ మార్కెటింగ్, పత్తి మార్కెటింగ్, మద్దతు ధరలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, పత్తి విక్రయాలు, మద్దతు ధరలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర మంత్రి పలు సూచనలు చేశారు. రైతులకు ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ సంబంధిత సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు.అనంతరం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతులలో నియంత్రిస్తూ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు. సాగు ఖర్చులను తగ్గించి, రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా కృషి చేయవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం, భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల అమలుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల పోలీసు సమన్వయ కమిటీ భేటీ

**- ఐసీసీసీలో డిజిపిలు, ఐజిల సమావేశం-**
**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- ఉగ్రవాదం, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల కట్టడిపై చర్చ**
**- అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణ, ఉమ్మడి సహకారం, కార్యాచరణపై సమీక్ష**

**హైదరాబాద్, అక్టోబరు 22: జన తెలంగాణ**

దక్షిణాది రాష్ట్రాల మధ్య పోలీసు సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ) నిర్వహిస్తున్నట్లు డిజిపి సి. వి.ఆనంద్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లకు చెందిన డిజిపిలు, ఐజీలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో, సి బి ఐ, డిపార్ట్మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఎన్ఐఏ, సిఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ సంస్థల అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలీసు శాఖలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు, పరస్పర సహకారం, సమన్వయంతో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

ప్రధాన అంశాలపై చర్చ

ఉగ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాల అనంతర పరిస్థితులు,
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థిక నేరాలు, యువత నిరసనలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలు సమావేశం ఎజెండాలో ఉన్నాయి. అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠాల కదలికలు, నేరగాళ్ల సమాచార మార్పిడి, నేరాల దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు, ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచే మార్గాలపై సమీక్షించనున్నారు.

దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరు, సముద్ర తీర ప్రాంతాల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, పోలీసింగ్‌లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వంటి అంశాలపైనా విస్తృతంగా చర్చించనున్నారు. దక్షిణాది రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేస్తే సరిహద్దులు దాటి విస్తరిస్తున్న నేరాలను సమర్థంగా అరికట్టవచ్చన్న లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**•ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో**





కల్వకుర్తి తాలూకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి తేదీ 22/10/2026 అలాగే 10/12/2026 వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి కల్వకుర్తి తాలుక ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడు. బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ మరియు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు బాల్ చందర్ ముదిరాజ్.ముదిరాజ్ సంగం తాలూకా నాయకులు నాయకులు పుట్ట శేఖర్.ఎముక జంగయ్య.కొల్లూరు శ్రీధర్.అనంత శేఖర్.పుస్తకాల రాహుల్.పుట్ట వెంకటయ్య.కుంభం భీమయ్య.గుడి శ్రీనివాసులు.కుంభం సురేష్.వనం వీరస్వామి.కృష్ణ గౌడ్.తాళ్ల పందు గౌడు.ఎండి రుక్మాదిన్.యంగంపల్లి రామస్వామి.గాదమునిసురేందర్ గౌడ్.శేఖర్ ముదిరాజ్.యాదయ్య ముదిరాజ్.జిల్లెల్ల జంగయ్య ముదిరాజ్.రాము ముదిరాజ్.మొగులాన్ ముదిరాజ్.తల సురేష్ గౌడ్.భాస్కర్ గౌడ్.బచ్చలకూర శ్రీశైలం.టైలర్ సురేష్ గౌడ్.పీట్ల చెన్నయ్య.శ్రీకాంత్ ముదిరాజ్.వెంకటేష్ ముదిరాజ్.శ్రీకాంత్ ముదిరాజ్.కుమ్మ గోని పాండు గౌడ్.గారెల సత్యం ముదిరాజ్. మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

# రెండవ రోజు కొనసాగిన ఎంపిటిసి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ





మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు గురువారం సాయంత్రం నాటికి 67 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులు చేసుకున్నట్లు మొగల్తూరు మండలం ఎన్నికల అధికారి జి స్వాతి అన్నారు. వానిలో బుధ, గురువారం రెండు రోజుల నాటికి మొత్తం 67 మంది దరఖాస్తు చేసుకోగా వానిలో తెలుగుదేశం పార్టీ నుండి 18 మంది జనసేన పార్టీ నుండి 19 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 28 మంది అభ్యర్థులు, ఇండిపెండెంట్ 02 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులు చేసుకున్న వారిలో ఉన్నారని ఆమె తెలిపారు. శుక్రవారం కూడా ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ వేసుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండలం రిటర్నింగ్ అసిస్టెంట్ ఎన్నికల అధికారులు సిహెచ్ త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్, మరియు ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎన్ఎస్వెచ్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు నవీన్ కిరణ్, నూకల వెంకట సూర్యనారాయణ, పి ఆర్ ఏ ఈ అరటి కట్ల వెంకటేశ్వరరావు, మరియు గ్రామ సచివాలయ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నామినేషన్లు వేసే ఎంపీడీవో కార్యాలయ పరిధిలో నరసాపురం సిఐ జి నాగరాజు పర్యవేక్షణలో మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎంపీటీసీ పోటీ చేసే అభ్యర్థులు తో పాటు మరో ఇద్దరు వ్యక్తులను మాత్రమే కార్యాలయంలో పలికి పోలీసులు అనుమతించారు. ఉదయం మందకోడిగా ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం రెండు గంటల దాటిన అనంతరం నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కార్యాలయ ప్రాంగణమంతా అభ్యర్థులు అనుచరులతో కిటకిటలాడింది.

# తర్నికల్ గ్రామంలో ఘనంగా ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు యువకుల ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొరల దోపిడీకి, పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆ పోరాట యోధునికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన ప్రజల కన్నీళ్లు తుడుస్తూ, ఆకలితో అలమటించే పేదలకు అండగా నిలిచి, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి ఘనంగా జరుపుకొని భారీ ఎత్తున ర్యాలీతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం యువకులు. మహిళలు. బిజీ సంఘం నాయకులు. వివిధ కుల సంఘాలు పాల్గొన్నాయి.

# రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్లు -డి ఎస్ పి వెంకటరామయ్య



రాజంపేట డివిజన్లోని నందలూరు మినహా ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో రోజు ఎంపీటీసీ నామినేషన్లు ప్రశాంతంగా జరిగాయని రాజంపేట డిఎస్ పి వెంకటరామయ్య తెలిపారు. గురువారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను డిఎస్పి పరిశీలించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఒంటిమిట్టలో రాజంపేట టౌన్ సిఐ హేమ సుందర్ రావు ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద పాత 144 సెక్షన్ ప్రకారం నలుగురు మించి గుమ్మి కూడదని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన పటిష్టమైన పందోబస్తును ఏర్పాటు చేశామన్నారు ప్రజాస్వామ్య పద్ధంగా స్వేచ్ఛగా ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ వేసుకోవచ్చు అన్నారు. ఎవరైనా ఎంపీటీసీ అభ్యర్థులను బెదిరించిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నందలూరులో ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు ఘర్షణకు పాల్పడ్డారని అది కూడా నామినేషన్ కేంద్రం కు దూరంగా ఘర్షణకు పాల్పడ్డారన్నారు నందలూరు మినహా రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్ల పర్వం పూర్తయింది అన్నారు

# ప్రమాద బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



కల్వకుర్తి: నియోజకవర్గంలోని వేపూర్ గ్రామానికి చెందిన శంకర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా కల్వకుర్తి పట్టణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం వేపూర్ గ్రామానికి చెందిన కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు.
హైదరాబాద్ లోని జీవన్ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న శంకర్‌ను, ఆయన కుమార్తె భూమికను, కుమారుడిని పరామర్శించారు. ప్రమాదం కారణంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి రూ. 8,000 ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లు గోవర్ధన్ సేట్, అనిల్ కుమార్(హైజాక్ ),అదేవిధంగా గోపి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



మాచర్ల పట్టణంలో గురువారం టీడీపీ నాయకులు భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటి కి వెళ్లి తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై కేసు నమోదు



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తోపాటు ఆయన అనుచరులపై మాచర్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మాచర్ల పట్టణంలో 144 సెక్షన్ మరియు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన మద్దతుదారులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన (రాస్తారోకో) నిర్వహించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ నిరసన చేపట్టడం వల్ల ప్రజలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనితీరుకు అడ్డుతగిలారనే ఆరోపణల నేపథ్యంలో మాచర్ల పట్టణ పోలీసులు పిన్నెల్లి మరియు ఆయన అనుచరులు 30 మందిపైన మరో కొంతమందిపై కేసులు నమోదు చేసి, తదుపరి విచారణను ప్రారంభించారు.

# దంపింగ్ యార్డు మరణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి-- షేక్ షావలి డిమాండ్

**-సలీం మృతిపై విచారణ జరిపించి, కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్**



జవహర్ నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, విషవాయువుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వరుస మరణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, జేఏసీ కన్వీనర్లు మహ్మద్ జావేద్, శారద డిమాండ్ చేశారు. గబ్బిలాలపేటకు చెందిన మహ్మద్ సలీం (40) అక్టోబర్ 20న ఊపిరి ఆడక మృతి చెందడంపై వారు సంతాపం వ్యక్తం చేశారు.
సలీం మృతికి గల కారణాలను నిర్ధారించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించి, గాలి, నీరు, భూమి నాణ్యతపై విచారణ చేపట్టాలని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించి, జవహర్ నగర్‌కు చెత్త తరలింపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# మొగల్తూరు ఎంపీటీసీ 5వ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా చిట్టిబాబు నామినేషన్



మొగల్తూరు ఎంపీటీసీ 5వ స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముదునూరి ప్రసాద్ రాజు బలపరిచిన అభ్యర్థిగా వి చిట్టిబాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో మండలంలో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాలను అధికారికంగా నమోదు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో మొగల్తూరు మండలం నుంచి అత్యధికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నమోదు కావడం విశేషం

# కైకలూరు నియోజకవర్గం లో జడ్పిటిసి నామినేషన్ల సందడి

- కూటమి నేతలతో కలిసి ఏలూరుకు భారీ ర్యాలీగా తరలి వెళ్లిన ఎమ్మెల్యే కామినేని





కైకలూరు నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ల నేపథ్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగారు ఈ క్రమంలో కైకలూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి హాజరయ్యేందుకు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కూటమి నేతలతో కలిసి ఏలూరుకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.. కైకలూరు సి.ఎన్.ఆర్. గార్డెన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ నామినేషన్ ర్యాలీలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ , మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్ ప్రజాప్రతినిధులు, ఎన్నికల నిర్వహణ సమన్వయ కర్తలు మొదలగు నేతలు పాల్గొన్నారు.

# కుక్కునూరు జడ్పీటీసీగా బొంతు కోమలాదేవి నామినేషన్

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బీజేపీ, జనసేన పార్టీల మద్దతుతో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న బొంతు కోమలాదేవి ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.
కూటమి ఐక్యతే బలం.. అభివృద్ధే లక్ష్యం
తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు సాగుతోంది. ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రజల విశ్వాసాన్ని పొందే దిశగా కృషి చేస్తోంది.
కుక్కునూరు మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బొంతు కోమలాదేవి ఎన్నికల బరిలో నిలిచారు. కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తామనే ధీమాను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి.
కుక్కునూరు మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థి బొంతు కోమలాదేవికి ప్రజల మద్దతు కోరుతూ పార్టీ శ్రేణులు ఎన్నికల కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి.
---------------------------------------------

# వైకాపా ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు



ద్వారకాతిరుమలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. ఎంపీటీసీ- 1స్థానానికి ఉక్కుర్తి వెంకటరావు, చిలుకూరి చంద్రశేఖరరావు ఎంపీటీసీ- 2 స్థానానికి పొంగులేటి రమేష్, పొంగులేటి రాణి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ద్వారకాతిరుమల మండల వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో మండల రిటర్నింగ్ అధికారి నిర్మల జ్యోతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా గ్రామ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర వెంకట శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పొనమాల ఉమామహేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

# పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

▪ పండుగ సాయన్న సేవలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.






సంగారెడ్డి జిల్లా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. ప్రజల కోసం నిలబడిన ధైర్యశాలిగా, అన్యాయాన్ని ఎదిరించి బలహీన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తిగా పండుగ సాయన్న గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన జీవితం ధైర్యం, పోరాట పటిమ, ప్రజల పట్ల బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. ముఖ్యంగా యువత అన్యాయానికి దూరంగా ఉంటూ, న్యాయం వైపు నిలబడాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సమానత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

పోలీసులుగా ప్రజల భద్రతను కాపాడటం, బలహీనులకు అండగా నిలవడం, బాధితులకు చట్ట పరిధిలో న్యాయం అందించడం తమ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలన్నారు.

పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహనీయుల సేవలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు చేరుతాయని తెలిపారు.

పండుగ సాయన్న గారి ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, న్యాయం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఏఆర్ డిఎస్పీ నరేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్ కార్యాలయ సిబ్బంది

# గీతం యూనివర్సిటీలో టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.





సంగారెడ్డి జిల్లా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్-II పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో 24.10.2026న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత రిక్రూట్‌మెంట్ టెస్ట్ (CBRT) నేపథ్యంలో, రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద చేపట్టనున్న పోలీసు బందోబస్తు, అభ్యర్థుల రాకపోకల మార్గాలు, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను సమీక్షించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

పరీక్షా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఇస్నాపూర్ ఇన్‌స్పెక్టర్, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, మహేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావ్, గీతం యూనివర్సిటీ యాజమాన్యం వర్మ, సతీష్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులు, పోలీసు సిబ్బంది, జిల్లా ప్రజలకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు.

– పోటీల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలి -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.



సంగారెడ్డి జిల్లావిధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది, ప్రజల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు పోలీసు సేవలు, ప్రజా భద్రతపై అవగాహన కల్పించేందుకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ సూచించారు.

1. విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు
6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, డిగ్రీ మరియు ఆపై చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీల వ్యాసం 500 పదాలకు మించకూడదు.
6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అంశాలు:
– సైబర్ నేరాల నివారణలో పోలీసుల, పౌరుల పాత్ర.
– డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండాలి?
డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు అంశాలు:
– సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.
– తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.
ఆసక్తి గల విద్యార్థులు https://forms.gle/YkeKUscWu5LFYWFH 7 ఈ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని, తమకు నచ్చిన భాషలో వ్యాసం రాసి, దానిని ఫోటో లేదా పిడిఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. చివరి తేదీ 28.10.2026.

**2. ప్రజలకు షార్ట్ ఫిల్మ్ పోటీలు**
తెలంగాణ రాష్ట్ర పౌరులు పోలీసు సేవలు, ప్రజా భద్రత, నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసు అమరవీరుల త్యాగాలు వంటి అంశాలపై గరిష్ఠంగా 3 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు షార్ట్ ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఎంపికైన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారు.

**3. ఫోటోగ్రఫీ పోటీలు**
కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజాసేవ, నేరాల నివారణ, పోలీసుల విధులు వంటి అంశాలకు సంబంధించిన ఇటీవలి ఫోటోలను పోటీలకు పంపవచ్చు. జిల్లా స్థాయిలో, అనంతరం రాష్ట్రస్థాయిలో ఫోటోలను ఎంపిక చేసి, మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారు.
ఆసక్తి గల వారు
https://forms.gle/gVpPmmWFrWZNNRBF
6 ఈ లింక్ ద్వారా షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ లు రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. చివరి తేదీ 30.10.2026.
6

# బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు



హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఎన్. రామచందర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి, దసరా పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజలకు శుభాకాంక్షలు మరియు సందేశం:**

ఈ ప్రత్యేక సందర్భంగా రాజేశ్వర్ రావు దేశ్ పాండే గారు మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రతి ఒక్కరిలో:

- **నూతన ఉత్సాహాన్ని, సకల శుభాలను చేకూర్చాలని,**
- **సమాజంలో శాంతి, సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని,**
- **ప్రతి ఒక్కరి మనస్సులో సానుకూల ఆలోచనలు పెంపొందాలని వారు ఆకాంక్షించారు.**

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:**
రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు పార్టీ ముఖ్య నేతలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అందులో ముఖ్యులు:
1. ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి గారు
2. గోదావరి అంజిరెడ్డి గారు (సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు)
3. రాజశేఖర్ రెడ్డి గారు
4. పోచారం రాములు గారు
వీరంతా కలిసి పార్టీ బలోపేతం మరియు రాబోయే సేవా కార్యక్రమాలపై కూడా ఈ సందర్భంగా చర్చించారు.

# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న :మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



ఖేడ్ మండల పరిధిలోని అంత్వార్ గ్రామ మాజీ సర్పంచ్ సల్మాన్ కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంగేజ్మెంట్ జరుపుకుంటున్న మాజీ సర్పంచ్ కుమార్తెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను మాజీ సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు సిద్దయ్య స్వామి, మాజీ సర్పంచ్లు రాజు,రాజు నాయక్,

# మాజీ మంత్రి హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన MLA చింత ప్రభాకర్







హైదరాబాద్‌లో మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కు దసరా సందర్భంగా మీరూ చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జమ్మి ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించుకుని, ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు...
దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు...
కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు కార్యకర్తలు ఉన్నారు.

# సదాశివపేట నుండి తుల్జాపూర్ భవానీ అమ్మవారి దర్శనానికి పాదయాత్ర ప్రారంభం





సదాశివపేట పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సేవాతత్పరులు ఓదెల మాణిక్ రావు ఆధ్వర్యంలో భక్తుల బృందం మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్ భవానీ అమ్మవారి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరారు. లోకకల్యాణం, సకల జనుల సౌభాగ్యం మరియు ఆయురారోగ్యాలను కాంక్షిస్తూ ఈ కఠిన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ పాదయాత్రలో ఓదెల మాణిక్ రావుతో పాటు వి. శ్రీశైలం, గోపాల్, నాగుల నరేష్, వీరన్న, ప్రవీణ్, సాయికుమార్, పవన్ తదితర భక్తులు దేవి నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. కఠినమైన నియమాలను పాటిస్తూ, అమ్మవారిపై ఉన్న అచంచలమైన భక్తి విశ్వాసాలతో ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి, దేవి కృపాకటాక్షాలు పొందడమే తమ సంకల్పమని భక్తులు పేర్కొన్నారు.
ఈ ఆధ్యాత్మిక యాత్రను విజయవంతం చేయడానికి తోడ్పాటునందిస్తున్న ప్రతి ఒక్కరికీ, అలాగే మార్గమధ్యంలో మద్దతు తెలుపుతున్న స్థానికులకు భక్తుల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# యువకులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



– ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి

కష్టపడే యువకులను బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ అండగా ఉంటుందని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు పెద్దొడ్డి ప్రవీణ్ మాజీ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ... కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారికి భరోసా కల్పించడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో యువకులకు అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి, ఎన్నికల వరకు మాత్రమే ఉపయోగించుకుని ఆ తర్వాత పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయితే, బీఆర్ఎస్ పార్టీలో యువతను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే యువకులకు గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మేత్రి శ్రీను,

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 23, 2026

# ‘321’ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం - ప్రెస్ మీట్‌లో దర్శక, నిర్మాత శాంతి కుమార్

**హైదరాబాద్ అక్టోబర్ 22 జన తెలంగాణ**
బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి నిర్మాణంలో శాంతి కుమార్ చిలుముల తెరకెక్కించిన చిత్రం ‘321’. ఉప శీర్షిక లవ్ మ్యారేజ్ వర్సెస్ అరెంజ్డ్. ఈ సినిమాలో మోహిత్, లావణ్య జంటగా నటించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయబోతోన్నారు.. ఈ క్రమంలో బుధవారం నాడు చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో..




దర్శక, నిర్మాత శాంతి కుమార్ మాట్లాడుతూ .. ‘నాకు ఈ జర్నీలో తోడుగా నిలిచిన మోహన్ గారు, మయూర్ పట్నాల, మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి థాంక్స్. ఐటీ అనేది నా ప్రొఫెషన్, ఆర్ట్స్ అనేది నా ప్యాషన్. ఈ చిత్రంలోని ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. మాధవి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. ఆమె ఇచ్చిన రిఫరెన్సులతోనే ఎంతో మంది ఆర్టిస్టుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. కాల్విన్ జాయ్ మ్యూజిక్ బాగా వచ్చింది. మౌన శ్రీ గారు పాటలు రాయడమే కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రను పోషించారు. మా సినిమా అద్భుతంగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసేలా మా చిత్రం ఉంటుంది. అక్టోబర్ 23న మా మూవీ రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

నిర్మాత రామానుజ రెడ్డి మాట్లాడుతూ .. “నేను ఇండస్ట్రీలో చాలా మంది వద్ద అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేశాను. శాంతి కుమార్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఈ మూవీతోనే నేను నిర్మాతగా పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా బాగుంటుంది. ఈ చిత్రాన్ని కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు’ అని అన్నారు.

పబ్లిసిటీ డిజైనర్ వివా రెడ్డి మాట్లాడుతూ .. “321’ టైటిల్, ఆ డిజైనింగ్‌లోనే కథ అంతా ఉంది. మూడు ముళ్లు, ఇద్దరు మనుషులు, ఒక జీవితం అని అర్థం వచ్చేలా డిజైన్ చేశాం. బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్ లోగోని శాంతి కుమార్ గారు దగ్గరుండి డిజైన్ చేయించుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శాంతి కుమార్ గారికి థాంక్స్’ అని అన్నారు.

సంగీత దర్శకుడు కాల్విన్ జాయ్ మాట్లాడుతూ .. “321’ చిత్రంలో శాంతి కుమార్ గారు ఓ పాట రాశారు. మౌన శ్రీ గారు బ్రేకప్ సాంగ్ రాశారు. ఈ మూవీనిలో రెండు పాటలు అద్భుతంగా ఉంటాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అందరినీ ఆకట్టుకుంటుంది’ అని అన్నారు.

లిరిక్ రైటర్ మౌన శ్రీ మాట్లాడుతూ .. “321’ ఓ గొప్ప చిత్రంగా నిలుస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది. ఎలాంటి బూతులు, అశ్లీల సన్నివేశాలు లేకుండా శాంతి కుమార్ ఎంతో క్లీన్‌గా సినిమాని తెరకెక్కించారు. ఇందులోని కథ గొప్పగా ఉంటుంది. ఈ సినిమాని థియేటర్‌లో చూడకపోతే చాలా మిస్ అవుతారు’ అని అన్నారు.

నటుడు శ్రీనివాస్ భోగిరెడ్డి మాట్లాడుతూ .. “321’ సినిమా గొప్పగా వచ్చింది. ఇలాంటి మంచి మూవీని అందరూ ఆదరించాలి. మా చిత్రాన్ని మీడియా ముందుకు తీసుకు వెళ్లాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

నటి లావణ్య మాట్లాడుతూ .. ‘’321’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రస్తుత తరం చూడాల్సిన చిత్రమిది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా మా మూవీ ఉంటుంది. ఇంత మంచి చిత్రంలో ఇంత గొప్ప పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. జాయ్ సర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. మేం ఎంత ఎంజాయ్ చేశామో.. సినిమా చూశాక ఆడియెన్స్ కూడా అంతే ఎంజాయ్ చేస్తారు. అక్టోబర్ 23న మా చిత్రం రాబోతోంది. అందరూ మా సినిమాని చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను’ అని అన్నారు.

నటుడు వివాన్ సూర్య మాట్లాడుతూ .. “321’ చిత్రంలో నేను విజయ్ అనే పాత్రను పోషించాను. అంత మంచి కారెక్టర్‌ను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. అక్టోబర్ 23న మా చిత్రం రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.

మయూర్ పట్నాల మాట్లాడుతూ .. “మేం స్వచ్ఛంద సంస్థతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటాం. ఆ సమయంలోనే నాకు శాంతి కుమార్ గారు పరిచయం అయ్యారు. మాతో ఆయన పని చేస్తుండటం ఆనందంగా ఉంది’ అని అన్నారు.

నటీనటులు : మోహిత్, లావణ్య, వివాన్ సూర్య, లక్ష్మీ వెన్నెల, యామిని, శ్రీనివాస్ భోగిరెడ్డి, ప్రభావతి, మాధవి, విద్యా సాగర్ తదితరులు

టెక్నికల్ టీం
బ్యానర్: బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్
నిర్మాతలు : శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి
దర్శకత్వం :శాంతి కుమార్ చిలుముల
సంగీతం : కాల్విన్ జాయ్
సింగర్స్ :సాయి చరణ్, హరిణి
సాహిత్యం :శాంతి కుమార్ చిలుముల, మౌన శ్రీ
ఎడిటర్ :శివ శర్వాణి
సాంగ్ కొరియోగ్రఫీ :మెహర్ బాబా మాస్టర్
కెమెరామెన్ : శివ ప్రసాద్ ముప్పాల

# ఘనంగా “జయహో రామానుజ” సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

**జన తెలంగాణ సినిమా**
లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా “జయహో రామానుజ”. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ నెల 24న “జయహో రామానుజ” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




నటి, నిర్మాత ప్రవల్లిక మాట్లాడుతూ - మా “జయహో రామానుజ” సినిమా ఈ నెల 24న రిలీజ్ కు వస్తోంది. సినిమాను రూపొందించడం ఒకెత్తు అయితే అది రిలీజ్ చేయడం మరో ఎత్తు. మా సినిమాకు అగ్రెసివ్ ప్రమోషన్స్ చేస్తున్నాం. ఈ నెలలో రిలీజైన పెద్ద సినిమాలతో పోటీగా ప్రమోషన్స్ చేస్తున్నాం. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ దగ్గర కూడా ప్రచారం నిర్వహించాం. సమసమాజం కోసం రామానుజాచార్యుల వారు చేసిన ప్రయత్నం ఏంటి, ఈ క్రమంలో వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు వంటి అంశాలను మా సినిమాలో చూపిస్తున్నాం. ఈ సినిమాలో నేను కృష్ణుడు, నారదుడు, రఘునాథస్వామి వంటి మూడు రోల్స్ లోనూ నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. రామానుజాచార్యుల వారి జీవితం గురించి మా సినిమా ద్వారా ఇప్పటి తరానికి తెలుస్తుందని నమ్ముతున్నాం అన్నారు.

ప్రొడ్యూసర్ నాగబాల సురేష్ మాట్లాడుతూ - పౌరాణిక నేపథ్య చిత్రాలు రూపొందించడం చాలా కష్టం. రామానుజాచార్యుల వారి జీవితాన్ని తెరపైకి తీసుకొచ్చే ఒక పెద్ద ప్రయత్నం చేస్తున్నారు లయన్ సాయి వెంకట్. వెంకటేశ్వరస్వామి దయ ఉంటే తప్ప ఆయన ఈ సినిమా చేసేవారు కాదు. ఆయనకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

ఏపీ ఫిలించాంబర్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ - “జయహో రామానుజ” సినిమాలో చరిత్రనే కాదు గొప్ప సందేశాన్ని కూడా చూపించబోతున్నారు లయన్ సాయి వెంకట్ గారు. ఈ సినిమాను ప్రేక్షకులంతా చూసి ఆదరించాలి. రామానుజాచార్యుల వారి గురించి తెలుసుకోవాలని కోరుతున్నా అన్నారు.

డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ - ఇటీవలే హనుమాన్ అంశ్ అని బాలీవుడ్ లో ఒక గొప్ప మూవీ వచ్చింది. ఇప్పుడు తెలుగులో సాయి వెంకట్ గారు జయహో రామానుజా చిత్రంతో అలాంటి గొప్ప ప్రయత్నం చేయడం అభినందనీయం. ఈ సినిమా రిలీజ్ అయ్యాక జరిగే విజయోత్సవాలను మనం చూస్తాం. ఇలాంటి మంచి సినిమాలు ఇప్పుడున్న సమాజానికి చాలా అవసరం అన్నారు.

బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ - మన మధ్య కుల, మత అడ్డు గోడలు వద్దు అని వెయ్యేళ్ల కిందటే చెప్పిన మహనీయుడు రామానుజాచార్యుల వారు. ఆయన జీవిత కథను లయన్ సాయి వెంకట్ రూపొందించడం గొప్ప ప్రయత్నం. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ అభినందించాలి. థియేటర్స్ లో చూసి ఆదరించాలి అన్నారు.

మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి మాట్లాడుతూ - రామానుజాచార్యుల వారి తత్వాన్ని ఈ తరం ప్రేక్షకులకు తెలియజేసే గొప్ప ప్రయత్నం చేసిన లయన్ సాయి వెంకట్ గారికి మనందరి అభినందనలు తెలియజేయాలి. ఆయన రాఘవేంద్ర స్వామి పాత్రలో పరకాయ ప్రవేశం చేశారు. మిగతా అన్ని పాత్రలను గొప్పగా అభినయించారు. లయన్ సాయి వెంకట్ ఈ సినిమాతో ఘన విజయాన్ని అందుకోవాలి. డబ్బు కోసం కాకుండా ఆర్థికంగా ఏమీ ఆశించకుండా ఒక మంచి సినిమా రూపొందించాలనే సంకల్పంతో సాయి వెంకట్ ఈ మూవీ నిర్మించారు. జయహో రామానుజా సినిమా ద్వారా ఆయన ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.

ప్రొడ్యూసర్, హీరో లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ - చిన్నప్పుడు రామానుజాచార్యుల వారి కథలు చదువుకున్నాను. ఆ తర్వాత కొన్నేళ్లకు పత్రికలకు రామానుజాచార్యుల వారి కథలను రాసి పంపించాను. అప్పుడే ఏదో ఒక రోజు ఆయన జీవిత కథను సినిమాగా రూపొందించాలనే సంకల్పం ఏర్పడింది. కానీ నేనే ఆ సినిమాలో రామానుజాచార్యుల వారిగా నటిస్తానని ఊహించలేదు. కులం లేదు మతం లేదు మనుషులంతా ఒక్కటే అని చాటిన మహనీయుడు ఆయన. ఈ సినిమాను నేను నిర్మించాలనేది రామానుజాచార్యుల వారి అభీష్టం. నేను ఈ పాత్ర వేషధారణలో తిరుమలకు వెళ్లినప్పుడు అక్కడ భక్తులు నాకు నమస్కరించడం నా జీవితంలో మర్చిపోలేని ఘటన. నేను చేయించిన పోస్ట్ ప్రొడక్షన్ నచ్చక..మా అమ్మాయి ప్రవల్లిక ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ ను ఈతరం వారికి, ఇప్పటి క్వాలిటీతో పోటీపడేలా మరోసారి చేయించారు. ప్రేక్షకులంతా మా సినిమాను ఆదరించాలి. రామానుజాచార్యుల వారి గురించి తెలుసుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో నిర్మాతలు వేదాల శ్రీనివాస్, అంకమ్మ చౌదరి, వ్యాపారవేత్త అశ్వాపురం వేణుమాధవ్, పీసీసీ జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ మూర్తి, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

నటీనటులు -- లయన్ సాయి వెంకట్, జో శర్మ, సుమన్, ప్రవల్లిక అశ్వాపురం వేణుమాధవ్, అప్పం పద్మ, తదితరులు

టెక్నికల్ టీమ్
ప్రెజెంట్స్ : సుదర్శనం హేమలత
బ్యానర్ : సుదర్శనం ప్రొడక్షన్స్
స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ : లయన్ సాయి వెంకట్
నిర్మాతలు : సుదర్శనం సాయి ప్రసన్న, సుదర్శనం ప్రవల్లిక
పి.ఆర్.ఓ : చందు రమేష్

# సునీల్, అఖిల్ ఉద్దేమారి ప్రధాన పాత్రల్లో సైకలాజికల్ థ్రిల్లర్.. ‘ఫైట్ మహా’.. అక్టోబర్ 22 నుండి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్



**జన తెలంగాణ సినిమా**
కలలు నిజమైతే.. అది ఎవరి నిజం? అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం ‘ఫైట్ మహా’. సునీల్, రాజు వెడ్స్ రామ్ భాయి ఫేం అఖిల్ ఉద్దేమారి హీరోలుగా నటించిన ఈ చిత్రంలో డాక్టర్ శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణం లో సంచలనం సృష్టించిన ‘మర్డర్’ చిత్ర దర్శకుడు ఆనంద్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని న్యూ ఐ మూవీస్ ఎల్‌ఎల్‌పీ బ్యానర్‌పై ఏవీఎస్ రాజు, ఆర్. కుమార్ రాజు, ఆనంద్ చంద్ర నిర్మిస్తున్నారు.

నిర్మాత ఏవీఎస్ రాజు మాట్లాడుతూ..
“దర్శకుడు ఆనంద్ చంద్ర ఈ కథను మాకు వివరించినప్పుడు మేమంతా ఎంతో ఇష్టపడ్డాం. ఈ కథే సినిమాను నిర్మించాలనే స్ఫూర్తినిచ్చింది. దర్శకుడు కథను ఎంత అద్భుతంగా వివరించారో, అదే స్థాయిలో తెరపై కూడా ఆ కథను ఆవిష్కరించారు. విశాఖపట్నం, కేరళ, హైదరాబాద్ ప్రాంతాల్లో ఈ చిత్రాన్ని చిత్రీకరించాం.

సినిమా పోస్టర్‌లో సునీల్, అఖిల్ ఉద్దేమారి మాత్రమే కనిపిస్తున్నప్పటికీ, దాదాపు 40 మంది నటీనటులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. ఇప్పుడు ‘ఫైట్ మహా’ చిత్రం అక్టోబర్ 22 నుండి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతుందని అయన తెలిపారు.

“ఈటీవీ విన్ ఓటిటి లో మా చిత్రం ప్రసారానికి సహకరించిన సి ఈ ఓ బాపినీడు చౌదరి గారికి, ఈటీవీ విన్ సిబ్బందికి నా ధన్యవాదాలు” తెలిపారు.

దర్శకుడు ఆనంద్ చంద్ర మాట్లాడుతూ..
“‘ఫైట్ మహా’ చిత్రంలో మేము చూపించిన నిద్రలో నడిచే (స్లీప్‌వాకింగ్) అంశం చాలా ప్రత్యేకమైనది. గతంలో ఇలాంటి కథాంశాలతో కొన్ని సినిమాలు వచ్చినప్పటికీ, ఈ చిత్రంలో మేము ఆవిష్కరించిన విధానం తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని నమ్ముతున్నాం. కలలు, మానసిక అనారోగ్యం, విధి, అపరాధభావం, దాగి ఉన్న నిజాల చుట్టూ తిరిగే వినూత్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మా సినిమాలో ప్రధాన పాత్ర పేరు ‘మహా’. తన జీవితంలో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లతో అతను నిరంతరం పోరాడుతుంటాడు. అందుకే ఈ చిత్రానికి ‘ఫైట్ మహా’ అనే టైటిల్‌ను పెట్టాం. జీవితంలో ఎన్ని నిరాశలు, అసంతృప్తులు ఎదురైనా దేనికీ వెనుకడుగు వేయకూడదనే సానుకూల సందేశాన్ని కూడా ఈ సినిమా అందిస్తుంది. ఎన్ని కష్టాలు వచ్చినా పోరాడుతూ ముందుకు సాగాలి” అని దర్శకుడు వివరించారు.

నటీనటులు
సునీల్, అఖిల్ ఉద్దేమారి, డాక్టర్ శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, దీపక్ కేశవ్, కృష్ణరాజు (జోగి బ్రదర్స్), జబర్దస్త్ శాంతి కుమార్, ఆయేషా, హరీష్, పూర్ణ శ్రీ, మాస్టర్ రోహన్, మాస్టర్ జొన్న, హేమంత్ బాలాజీ, పద్మ వెంకట్, కందకట్ల, లక్ష్మి, సుమా రెడ్డి, నాగురిశ్లోకం, అభా భాయ్ జి. కల్యాణ్, మహేంద్రనాథ్, శ్రీ, పి. రామచంద్ర రాజు, ఏవీఎస్ రాజు, రోహిత్ కన్నా, మధు యాదవ్, దాసరి శ్రుతి, అర్జున్, ఎం. సీతారామ శాస్త్రి, భవానీ శంకర్, మంజుల రాథోడ్ తదితరులు నటించారు.

సాంకేతిక బృందం
బ్యానర్: న్యూ ఐ మూవీస్ ఎల్‌ఎల్‌పీ
రచన, దర్శకత్వం: ఆనంద్ చంద్ర
నిర్మాతలు: ఏవీఎస్ రాజు, ఆర్. కుమార్ రాజు, ఆనంద్ చంద్ర
ఛాయాగ్రహణం: నాని అయ్యవెల్లి
ఎడిటర్: ఆనంద్ పవన్
ప్రొడక్షన్ డిజైనర్: దేవర మధుకర్
సంగీతం: వసంత్ ఇసైపెట్టై
సాహిత్యం: శ్రీరామ్ తపస్వి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నరేంద్ర చారి
రోహిణి స్టూడియోస్ సీఈఓ: శ్రీనివాస్ నల్లగంట్ల
పీఆర్వో: రాంబాబు వర్మ

# డాక్టర్ దామోదర్ నేరేళ్ల డ్రీమ్ ప్రాజెక్టు ఘనంగా డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ తొలి చిత్రం ప్రారంభం

**జన తెలంగాణ సినిమా**
దసరా సందర్భంగా పూజా కార్యక్రమాలు..
దర్శకుడిగా శశాంక్ దువ్వూరు పరిచయం..
రొమాన్స్ నుంచి సైన్స్ ఫిక్షన్ వరకు ఆసక్తికర కథాంశం



హైదరాబాద్: డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న తొలి చిత్రం ‘ప్రొడక్షన్ నంబర్ 1’ దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ దామోదర్ నేరేళ్ల తన డ్రీమ్ ప్రాజెక్టుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శశాంక్ దువ్వూరు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రవి శివతేజ,భాస్కర్ పరమాత్ముని, సుబ్రహ్మణ్యం అల ప్రధాన పాత్ర ల్లో నటిస్తుండగా, నేహా పఠాన్ కథానాయికగా కనిపించనున్నారు. స్నేహం, ప్రేమ, కుటుంబ అనుబంధాలతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలను మేళవిస్తూ విభిన్నమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది.

డ్రీమ్ ప్రాజెక్టుగా సినిమా నిర్మాణం
ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (ఐఏఎంఏ) వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ దామోదర్ నేరేళ్ల వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్నారు. గత 26 ఏళ్లుగా యూకే, అమెరికాలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఆయనకు సినిమాలపై చిన్నప్పటి నుంచే ప్రత్యేక ఆసక్తి ఉంది. మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు.

తన సినిమా ప్రయాణం గురించి నిర్మాత డాక్టర్ దామోదర్ నేరేళ్ల మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలంటే ఎంతో ఇష్టమని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన ‘ఖైదీ’ సినిమా చూడటానికి పాఠశాలకు వెళ్లకుండా వరంగల్ వెళ్లిన రోజులు కూడా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. ఇన్నాళ్లుగా తనలో ఉన్న సినిమా కలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నానని, తన డ్రీమ్ ప్రాజెక్టు దసరా రోజున ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు.

దర్శకుడు శశాంక్ దువ్వూరు చెప్పిన కథ తనకు ఎంతగానో నచ్చిందని, ప్రేమ, స్నేహం, కుటుంబ విలువలతో పాటు మంచి సందేశాన్ని అందించే అంశాలు ఇందులో ఉన్నాయని వివరించారు. దర్శకుడిగా శశాంక్‌కు ఇది తొలి చిత్రమైనప్పటికీ, ఆయన ప్రతిభపై, కథపై పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు.

**వినోదంతో పాటు బలమైన కాన్సెప్ట్**
దర్శకుడు శశాంక్ దువ్వూరు మాట్లాడుతూ.. గతంలో రష్మిక మందన్న నటించిన ‘ది గర్ల్‌ఫ్రెండ్’ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశానని తెలిపారు. ‘ఉల్టా’ అనే షార్ట్‌ఫిలింను కూడా రూపొందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. పైకి లైట్‌హార్టెడ్ ఎంటర్‌టైనర్‌లా కనిపించినప్పటికీ, ఈ సినిమాలో బలమైన కాన్సెప్ట్ ఉంటుందని చెప్పారు. ముగ్గురు యువకుల చుట్టూ తిరిగే కథలో వినోదంతో పాటు విభిన్నమైన అంశాలను ఆసక్తికరంగా ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

**రొమాన్స్ నుంచి సైన్స్ ఫిక్షన్ వరకు..**
ఈ చిత్రంలో నటిస్తున్న ప్రధాన పాత్రధారులు మాట్లాడుతూ.. సాధారణ కథలకు భిన్నంగా, పక్కా స్క్రిప్ట్‌తో ఈ సినిమా రూపొందుతోందని తెలిపారు. రొమాంటిక్ అంశాలతో ప్రారంభమయ్యే కథ క్రమంగా సైన్స్ ఫిక్షన్ వైపు మలుపు తిరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త కథనం, విభిన్నమైన మలుపులతో ప్రేక్షకులకు సరికొత్త సినిమా అనుభూతిని అందించేందుకు చిత్ర బృందం కృషి చేస్తోందన్నారు. త్వరలోనే సినిమా టైటిల్ పోస్టర్‌తో పాటు ఇతర వివరాలను అధికారికంగా వెల్లడించనున్నారు.

వచ్చే ఏడాది విడుదలకు సన్నాహాలు
డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ తొలి చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది థియేటర్లలో విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కొత్త దర్శకుడు, యువ నటీనటులు, ప్రేమ, స్నేహం, కుటుంబ అనుబంధాలు, సైన్స్ ఫిక్షన్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతుందని చిత్ర యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

నటీనటులు: రవి శివతేజ, భాస్కర్ పరమాత్ముని, సుబ్రహ్మణ్యం అల, నేహా పఠాన్, తదితరులు..
బ్యానర్: డీఆర్ఆర్ ప్రొడక్షన్స్
నిర్మాత: డాక్టర్ దామోదర్ నేరేళ్ల
దర్శకుడు: శశాంక్ దువ్వూరు
ర=చా: అశోక్ దయ్యాల

# పిల్లలతో పాటు పెద్దలు కూడా ఎంజాయ్ చేసేలా "సమ్మర్ హాలిడేస్" సినిమా ఉంటుంది - రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ ప్రెస్ మీట్ లో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని

**నవంబర్ 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "సమ్మర్ హాలిడేస్"**

**జన తెలంగాణ సినిమా**

కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవంబర్ 6న "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ చిత్ర రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ - "సమ్మర్ హాలిడేస్" సినిమాకు సైన్ చేసినప్పుడు మొదట్లో ఈ సినిమాకు వర్క్ చేయడం ఈజీ అనుకున్నా కానీ ఈజీ కాదు చాలా హార్డ్ వర్క్ చేయాల్సివచ్చింది. సాంగ్స్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూశాక హ్యాపీగా అనిపిస్తోంది. నా వరకు మొత్తం వర్క్ కంప్లీట్ అయ్యింది. మా సినిమాను నవంబర్ 6న పెద్ద మనసు చేసుకుని థియేటర్స్ లో చూడాలని ప్రేక్షకుల్ని కోరుకుంటున్నాం. ఒక మంచి ఫీల్ గుడ్ మూవీ. సినిమా చూస్తున్నంతసేపు మీ నోస్టాల్జిక్ మూవ్ మెంట్స్ గుర్తుకువస్తాయి. అన్నారు.

బాల నటుడు రోహన్ రాయ్ మాట్లాడుతూ - మా సినిమా ఇప్పటికే రిలీజ్ కావాల్సింది. మా స్నేహితులు అడిగితే సమ్మర్ కు అని చెప్పాను. ఆ తర్వాత దసరా హాలీడేస్ అని చెప్పాను. ఇప్పుడు నవంబర్ 6న అని చెబుతుంటే వాళ్లు నమ్మడం లేదు. ఖచ్చితంగా నవంబర్ 6న మా సినిమా రిలీజ్ కు వస్తోంది. మేము సక్సెస్ మీట్ జరుపుకోవాల్సిన టైమ్ లో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తున్నాం. మీరు మా సినిమా చూసి మీ ఆదరణ చూపిస్తారని కోరుకుంటున్నా. నవంబర్ 6న పక్కాగా థియేటర్స్ లో కలుద్దాం. అన్నారు.

డైరెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ - మా "సమ్మర్ హాలిడేస్" సినిమా టీజర్ కు, సాంగ్స్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. మేము మూవీని చూశాం. చాలా బాగా వచ్చింది. ఈ దీపావళి పండక్కి ఒక మంచి ఎంటర్ టైనర్ ను మీకు అందిస్తున్నాం. ఇది పిల్లల సినిమా అంటున్నారు గానీ మేము ఇద్దరు పిల్లలను తీసుకుని అందరికీ నచ్చేలా సినిమా చేశాం. అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్ కు మా సినిమా నచ్చుతుంది. కుటుంబమంతా కలిసి చూడదగిన చిత్రమిది. మేము సినిమా చూసుకుని ఎంత హ్యాపీగా ఉన్నామో, మీరు థియేటర్ లో మా సినిమా చూసి బయటకు వచ్చేప్పుడు కూడా అంతే హ్యాపీగా వస్తారు. మంచి సినిమా చేశారని మీరే పది మందికి చెబుతారు. మా గుండెల్లో ఉన్న ఈ సినిమా రిలీజ్ అయ్యాక కొన్నేళ్ల పాటు మీ హృదయంలో ఉండిపోతుంది. సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని మాటిస్తున్నాను. అన్నారు.

ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ - అక్టోబర్ లోనే మా సినిమా రిలీజ్ కు కొన్ని డేట్స్ అనుకున్నాం కానీ కుదరలేదు. నవంబర్ 6న రిలీజ్ ఫిక్స్ చేసుకున్నాం. చిన్న చిత్రాలకు పబ్లిసిటీ, రిలీజ్ విషయంలో పరిమితులు ఉంటాయి. సినిమా బాగా చేయడంతో పాటు సరైన టైమ్ లో రిలీజ్ చేసుకోవడం కూడా ముఖ్యం. పెద్ద సినిమాల మీద వేసి ఇబ్బంది పడే కంటే మంచి రిలీజ్ డేట్ కు తీసుకురావాలని వెయిట్ చేశాం. రిలీజ్ డేట్స్ మార్చుకోవడం మాకూ ఇబ్బందిగానే ఉంది. కానీ మా సినిమా కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం. నవంబర్ 6న మా మూవీ మీ ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తప్పకుండా థియేటర్స్ లో మీరు మీ ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి ఎంజాయ్ చేస్తారు. రోహన్, అరుణ్ లీడ్ రోల్స్ చేశారు. ఇది పిల్లల సినిమా అంటున్నారు కానీ ఇది పర్ఫెక్ట్ నోస్టాల్జిక్ ఫిలిం. సినిమా చూస్తున్నప్పుడు పెద్దలకు వాళ్ల బాల్యం గుర్తొస్తుంది. వాళ్ల టీనేజ్ లో సమ్మర్ హాలీడేస్ లో వాళ్ల అమ్మమ్మ వాళ్ల ఊరు వెళ్లినప్పుడు ఎలాంటి జ్ఞాపకాలు ఉండేవో గుర్తుకు తెచ్చుకుంటారు. అందరికీ నచ్చేలా, అందరికీ కనెక్ట్ అయ్యేలా మూవీ ఉంటుంది. పిల్లల కంటే పేరెంట్స్ ఎక్కువ ఎంజాయ్ చేసే చిత్రమిది. అందరికీ వాళ్ల బాల్యాన్ని రెండు గంటల పాటు గుర్తుచేస్తాం. ఈ దీపావళికి మా సినిమా మంచి హిట్ అవుతుందని నమ్ముతున్నాం. చిన్న సినిమాల మనుగడ బాగుండాలంటే ప్రభుత్వం టికెట్ రేట్స్ పెంచేందుకు అనుమతి ఇవ్వకూడదని నా అభిప్రాయం. అన్నారు.

నటీనటులు - రోహన్ రాయ్, అరుణ్, ఖుషి, జయసుధ, రాజీవ్ కనకాల, వాసుకి, హర్షిణి, హర్షవర్ధన్, తదితరులు

టెక్నికల్ టీమ్

--------------------

డీవోపీ - సాయి ప్రకాశ్

మ్యూజిక్ డైరెక్టర్ - సింజిత్ యెర్రమల్లి

బ్యానర్ - ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్

పీఆర్ఓ - సురేష్ (ఎస్ కె మీడియా)

ప్రొడ్యూసర్ - ధీరజ్ మొగిలినేని

స్టోరీ, డైరెక్టర్ - శ్రీకర్

# మనిషే దేవుడిలా....?



తన ప్రయోగం విజయవంతమైతే మనిషే దేవుడిలా తయారవుతాడంటూ ల్యాబ్‌లోనే గడిపాడు ఆ శాస్త్రవేత్త. ఇంతకీ అతను తలపెట్టిన ఆ ప్రయోగం వెనక లక్ష్యం ఏమిటి? అది ఫలించిందా లేదా? తెలియాలంటే 'కిల్లర్' చూడాల్సిందే! జ్యోతి పూర్వజ్, పూర్వజ్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమిది. మనీశ్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్‌రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి కీలక పాత్రలు పోషించారు. పూర్వజ్ దర్శకత్వం వహిస్తూ, ఎ.పద్మనాభరెడ్డితో కలిసి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. దర్శకుడు హరీశ్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ట్రైలర్ విడుదల అనంతరం ఆయన మాట్లాడుతూ "న్యూరో లింక్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఈమధ్య ఎలాన్ మస్క్ న్యూరో లింక్‌పై పరిశోధనలు చేయిస్తున్నారు. ఆ అంశానికీ, ఈ కథలో సూపర్ ఉమెన్‌తో ముడిపెడుతూ సినిమాని తీయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు పడిన కష్టం తెరపై స్పష్టంగా కనిపిస్తోంది. ఎంతో నాణ్యంగా సినిమాని తీశారు. అనుకున్న బడ్జెట్‌లో ఇలాంటి సినిమాని తీయడం గొప్ప విషయం. బృందం అంతటికీ గొప్ప ఫలితం చేకూరాలని కోరుకుంటున్నా" అన్నారు. "మూడు పార్శ్వాలున్న కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించా. జ్యోతి పూర్వజ్ చేసిన పాత్ర ప్రత్యేకమైన అనుభూతికి గురిచేస్తుంది. ఆ నేపథ్యంలో వచ్చే మలుపుని ఎవ్వరూ ఊహించలేరు. విరామం తర్వాత ఐదు నిమిషాల్లోపు ఆ మలుపుని సరిగ్గా ఊహిస్తే రూ.కోటి బహుమతి అందిస్తాం. అందుకోసం మేం ఓ వాట్సప్ నెంబర్‌ని ఇస్తాం. కచ్చితంగా ఇదొక కొత్త ప్రయత్నం. ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతుంది" అన్నారు దర్శకుడు, నిర్మాత పూర్వజ్. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

# రెండు మహాశక్తులు ఢీ



ఒంటరిగా నిద్రపోవడానికి కూడా భయపడే ఓ పోలీసు అధికారిణి... చిన్న పిల్లలు, అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లినప్పుడు దైవశక్తి అండతో అమ్మవారిగా ఎలాంటి అవతారమెత్తింది? దుష్టశక్తులతో ఆమె చేసిన పోరాటమేంటో తెలియాలంటే 'మహాశక్తి' చిత్రం చూడాల్సిందే. అగ్ర కథానాయిక నయనతార ముఖ్యపాత్ర పోషిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డివోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నారు. ఈషారీ కే గణేశ్ నిర్మాత. తాజాగా చిత్రబృందం 'వరల్డ్ ఆఫ్ మహాశక్తి' పేరిట చిత్ర నేపథ్యాన్ని తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియోను విడుదల చేసింది. 'ఇంకొక మూడు రోజుల్లో రెండు మహా శక్తులు ఢీ కొనబోతున్నాయి' అంటూ వివిధ శక్తుల పరిచయంతో ప్రారంభమైన ఈ వీడియో ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో రెజీనా చెప్పిన 'ఆటని ఆరంభించినచోటే ముగించేద్దాం' అనే డైలాగు, నయనతార పోరాట సన్నివేశాలతో ఆకట్టుకుంది. హీరోయిన్ రెజీనా, ఊర్వశి, యోగిబాబు తదితరులు ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# దసరాపై వ్యాఖ్యలు.. రణ్‌బీర్ కపూర్ క్షమాపణలు

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ దసరా వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై వివాదం నెలకొంది. చెడుపై మంచి విజయం సాధిస్తుందనే సందేశాన్ని చెప్పే క్రమంలో ఆయన నోరు జారడంతో సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా దీనిపై స్పందించిన రణ్‌బీర్.. క్షమాపణలు తెలిపారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని, అనుకోకుండా జరిగిన పొరపాటు మాత్రమేనని వివరణ

# పంచప్రాణాలు అన్నయ్యే



శర్వానంద్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర - ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రంలోని 'అన్నయ్య పానంలో పూసిన పువ్వులు ఐదుగురు శెల్లెల్లంట...' అంటూ సాగే గీతాన్ని ఇటీవలే విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరకల్పనలోని ఈ గీతానికి ప్రముఖ రచయిత చంద్రబోస్ సాహిత్యం అందించగా, శ్రీకృష్ణ ఆలపించారు. అన్న, ఆయనకు పంచ ప్రాణాలైన ఐదుగురు చెల్లెళ్ల మధ్య అనురాగం, అనుబంధాల నేపథ్యంలో సాగే గీతమిది. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్.

# ఏళ్లు గడిచినా.. అలాంటి పాత్రలో మళ్లీ నటించాలని ఉంది!

ఇటీవలే విడుదలై, విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శితమవుతున్న 'జైలర్ 2' చిత్రంలో కాంత పాత్రలో తెరపై మెరిసి కుర్రకారుని అలరించారు నటి విద్యాబాలన్. తదుపరిగా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో కీలకమైన విజయంగా నిలిచిన 'ది డర్టీ పిక్చర్'(2011) గురించి మాట్లాడారు. ఆ సినిమా వచ్చి 15 ఏళ్లు గడిచినా అలాంటి పాత్రను మళ్లీ పోషించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. "ఏక్తా కపూర్ 'ది డర్టీ పిక్చర్' సీక్వెల్‌ని ప్రకటించడం గురించి విన్నాను. ఒకవేళ దీంట్లో భాగమయ్యేందుకు ఆమె నన్ను సంప్రదిస్తే చాలా సంతోషిస్తా. కానీ మొదటి చిత్రంతోనే సిల్క్ స్మిత కథ పూర్తి అయిపోయింది. బహుశా ఇది అలాంటి మరో కథను తెరపైకి తీసుకువచ్చే సన్నాహాలై ఉండొచ్చు. ఇది విభిన్నమైన కథకు ఆస్కారం కల్పించే ప్రాజెక్ట్. ఏం జరుగుతుందో చూడాలి. ఆ సినిమాలో నేను నటించిన తర్వాత అలాంటి పాత్రని పోషించాలనే తపన ఇన్నేళ్లైనా ఇంకా అలానే ఉంది. పాత్ర ఏదైనా సరే నేను అత్యాశ కలిగిన నటిని. ఈ విషయాన్ని ఇది వరకే ఎన్నో సార్లు చెప్పాను. ఒక ప్రాజెక్ట్ నాకు స్ఫూర్తినిస్తే రెండో ఆలోచన లేకుండా ఆ పాత్రలో పూర్తిగా జీవించేస్తా"అని చెప్పారు.



# అతీంద్రియ రహస్యాల ఆది రుద్ర



ఆది సాయికుమార్ కథానాయకుడిగా... నవరసన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రానికి 'ఆది రుద్ర' అనే పేరుని ఖరారు చేశారు. జనవరిలో పట్టాలెక్కనున్న ఈ సినిమాని త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై జి.రుద్రప్ప నిర్మిస్తున్నారు. దసరా సందర్భంగా ఈ సినిమా పేరుని ప్రకటిస్తూ, ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. దైవిక, ఆధ్యాత్మిక అంశాలు, అతీంద్రియ రహస్యాలతో ముడిపడిన ఈ కథ 1960 నుంచి 1990ల మధ్యకాలంలో జరుగుతుందని సినీ వర్గాలు తెలిపాయి. "ఉత్కంఠ రేకెత్తించే సన్నివేశాలు, మనసుల్ని హత్తుకునే భావోద్వేగాలు, కట్టిపడేసే విజువల్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు మరపురాని అనుభవాన్నిస్తుంది. ఆది సాయికుమార్ గాఢమైన పాత్రలో కనిపించనున్నారు. పాన్ ఇండియా హంగులతో తెలుగుతోపాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని దర్శకనిర్మాతలు తెలిపారు. త్వరలోనే ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాల్ని ప్రకటిస్తామన్నారు. ఈ చిత్రానికి సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775